జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన


NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 15 సంచిక 193 విశాఖపట్నం | మంగళవారం 29 మార్చి 2022 | 8 పేజీలు | వెల : 5.00





# విభజనలో విన్యాసాలు..!

అమరావతి: కొత్త జిల్లాల ఏర్పాటు అధికార పార్టీ రాజకీయ సౌలభ్యం కోసమా? ప్రజలకు మేలు చేయడానికా? పరిపాలనతోపాటు ప్రజాసౌలభ్యం కోసమే ఈ ఏర్పాటు అని సర్కారు చెబుతోంది. అయితే... ఇవన్నీ ఒట్టిమాటలేనని, ఇందులో ప్రజాప్రయోజనాలను పరిగణనలోకి తీసుకోలేదని స్పష్టమవుతోంది. ప్రతి లోక్‌సభ నియోజకవర్గాన్నీ ఓ జిల్లాగా ఏర్పాటు చేస్తామని ప్రకటించిన పెద్దలు... ఆచరణలోకి వచ్చేసరికి ఆమాటపై నిలబడలేదు. రాజకీయంగా పెద్దగా ప్రయోజనాలు లేవనుకున్న చోట లోక్‌సభనే జిల్లాకు మూలం అన్న సూత్రాన్ని పాటించగా, రాజకీయ ప్రాధాన్యత ఉన్నచోట మాత్రం ఆ సూత్రాన్ని అడ్డగోలుగా ఉల్లంఘించారు. ఈ క్రమంలో ప్రజల ప్రయోజనాలు, పరిపాలనా సౌలభ్యం, సామాజిక ప్రభావం అనే కీలక అంశాలను దారుణంగా పణంగాపెట్టి సొంత నిర్ణయాలు తీసుకున్నారు. ప్రజల విన్నపాలను వింటామని చెబుతున్న సర్కారు... ఇప్పటికీ నేతలు, ప్రజాప్రతినిధుల రాజకీయ ఒత్తిళ్లకే ప్రాధాన్యమిస్తోందనేలా జనవరి 25 తర్వాత వచ్చిన సవరణ జీఓలు, గజిట్‌లు నిరూపిస్తున్నాయి. తుది నోటిఫికేషన్ల విడుద లలోనూ నేతలకు ప్రాధాన్యం ఇస్తారా? వారి కోరికలే తీరుస్తారా? లేక ప్రజా ప్రయోజనాలను పరిరక్షించేలా మార్పులు ఉంటాయా? అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ప్రతీ లోక్‌సభ నియోజకవర్గాన్ని ఇక జిల్లాగా ఏర్పాటు చేస్తామని వైఎస్ జగన్ అనేక సందర్భాల్లో చెప్పారు. కానీ జిల్లాల విభజనలో ఆ సూత్రాన్ని పూర్తిగా పాటించలేదు. కొన్ని నిర్దిష్టమైన జిల్లాల విషయంలో ఆ సూత్రాన్ని ఉల్లంఘించారు. ఇలా ఎందుకు చేశారన్నదానికి ఎన్ని సొంతభాష్యాలు చెప్పుకున్నా...తెరవెనుక కారణాలు ప్రజలకు ఇట్టే అర్థమయ్యాయి. జిల్లాల విభజనలో నేతల డిమాండ్లను పరిగణనలోకి తీసుకొని చివరి నిమిషంలో మార్పులు చేర్పులు చేశారు. కొందరు మంత్రులు, మరీ ముఖ్యంగా రాజకీయ ప్రత్యర్థుల విషయంలో ఈ విషయం స్పష్టంగా కనిపిస్తోంది. మచ్చుకు కొన్ని...

పెద్దలదే పెత్తనం..– మంత్రి పెద్దిరెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న పుంగనూరు నియోజకవర్గం చిత్తూరు జిల్లాలోఉంది. అయితే, అది రాజంపేట లోక్‌సభ పరిధిలోకి వస్తుంది. కడప జిల్లాలోని రాజంపేట, కోడూరు, రాయచోటి, చిత్తూరుజిల్లాలోని తంబళ్లపల్లె, పీలేరు, పుంగనూరు నియోజకవర్గాలు ఇందులో ఉన్నాయి. జిల్లాల విభజన ప్రకారం **(మిగతా 2లో..)**

# మరువలేని మిత్రుడు

**దివంగత మంత్రి గౌతమ్‌రెడ్డి సంస్మరణ సభలో సీఎం జగన్**
**తను లేడనే విషయాన్ని జీర్ణించుకోలేకపోతున్నా**
**మేకపాటి కుటుంబానికి నాతోపాటు పార్టీ మొత్తం తోడుంటుంది**
**గౌతమ్ పేరుతో నెల్లూరు సంగం బ్యారేజీని త్వరలోనే ప్రారంభిస్తాం**



నెల్లూరు: మేకపాటి గౌతమ్‌రెడ్డి మన మధ్య లేరని నమ్మడానికి మనసుకు ఎంతో కష్టంగా ఉందని సీఎం వైఎస్ జగన్ పేర్కొన్నారు. సోమవారం నెల్లూరు వీపీఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించిన దివంగత మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి సంస్మరణ సభకు సీఎం జగన్ హాజరై మాట్లాడారు. మేకపాటి కుటుంబ సభ్యులు, సహచరులతో కలిసి గౌతమ్‌రెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పించారు. కుమారుడిని తలచుకుని దుఃఖసాగరంలో మునిగిపోయిన గౌతమ్‌రెడ్డి తల్లి మణిమంజరి, సతీమణి శ్రీకీర్తిని ఓదార్చారు. గౌతమ్‌రెడ్డిని స్మరించుకుంటూ దివ్యాంగుడు ఇంతియాజ్ రూపొందించిన భగవద్గీతను సీఎం అవిష్కరించారు. ఈ సందర్భంగా సీఎం ఏమన్నారంటే..

ఇలాంటి రోజు వస్తుందనుకోలేదు..

"ఇటువంటి పరిస్థితుల మధ్య మాట్లాడాల్సి వస్తుందని ఏరోజూ కలలో కూడా ఊహించలేదు. గౌతమ్ మన మధ్య లేడని నమ్మడానికి మనసుకి కష్టంగా ఉంది. తను ఇక రాడు.. ఇక లేడనే సత్యాన్ని జీర్ణించుకోవడానికి టైం పడుతుంది. గౌతమ్ గురించి చెప్పాలంటే.. నాకు చిన్నప్పటి నుంచి బాగా పరిచయం. మంచి స్నేహితుడు. నాకు బాగా గుర్తుంది... రాజకీయాల్లోకి తను అప్పుడు ఇంకా అడుగుపెట్టలేదు. నేను రాకపోతే బహుశా గౌతమ్ కూడా రాజకీయాల్లోకి వచ్చేవాడు కాదేమో. అప్పట్లో నేను కాంగ్రెస్‌ను వీడి బయటికి అడుగులు వేసినప్పుడు 2009%--%10లో ఆ పార్టీతో ఒక యుద్ధం మొదలైంది.

అప్పుడు రాజమోహన్‌రెడ్డి అన్న కాంగ్రెస్ ఎంపీగా ఉన్నారు. నేను 2009లో అప్పుడే ఎంపీగా ఎన్నికయ్యా. గౌతమ్‌తో నాకున్న సాన్నిహిత్యమే ఆయన తండ్రి నావైపున ఉండేటట్టుగా చేసిందని చెప్పాలి. 2009–10 నుంచి సాగిన ఆ ప్రయాణంలో ప్రతి అడుగులో గౌతమ్ నాకు తోడుగా, స్నేహితుడిగా ఉన్నాడు. **(మిగతా 2లో..)**


# జగన్‌తో నోబెల్ గ్రహీత, ప్రఖ్యాత ఆర్థికవేత్త ఎస్తర్ డుఫ్లో భేటీ



అమరావతి: సుస్థిర ఆర్థిక ప్రగతి లక్ష్యాల వైపు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అడుగులు వేస్తోందని నోబెల్ బహుమతి గ్రహీత, ఎంఐటీ ప్రొఫెసర్, ప్రపంచ ప్రఖ్యాత ఆర్థికవేత్త ప్రొఫెసర్ ఎస్తర్ డుఫ్లో అభినందించారు. పేదరికాన్ని నిర్మూలించి ప్రజల జీవన స్థితిగతులను పెంపొందించడంపై రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేస్తామని ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం అమలు చేస్తున్న పథకాలు ఎంతో బాగున్నాయని ప్రశంసించారు. వివిధ అంశాలపై సీఎంజగన్ దార్శనికత, పరిజ్ఞానం, అంకితభావం తమను ఆకట్టుకున్నట్లు చెప్పారు. సోమవారం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి జగన్‌తో ప్రొఫెసర్ ఎస్తర్ డుఫ్లో బృందం సమావేశమై పలు అంశాలపై చర్చించింది. వ్యవసాయం, విద్య, ఆరోగ్యం, గృహ నిర్మాణం, మహిళా సాధికారిత తదితర అంశాల్లో ప్రభుత్వం చేపట్టిన విప్లవాత్మక చర్యలు, అమలు చేస్తున్న కార్యక్రమాలను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్ వారికి వివరించారు.

**గదిలో కాదు.. జనం మధ్యలో తిరిగి**

సీఎం జగన్ సుదీర్ఘ పాదయాత్రతో క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలు తెలుసుకుని, వాటిని అర్థం చేసుకుని పథకాలను రూపొందించారని ఎస్తర్ డుఫ్లో పేర్కొన్నారు. ఒక గదిలో కూర్చుని సీఎం ఈ పథకాలకు రూపకల్పన చేయలేదని, అలా చేస్తే అవి కేవలం థియరిటికల్‌గా ఉంటాయని వ్యాఖ్యానించారు. సంతృప్త స్థాయిలో పథకాలను అమలు చేస్తూ అర్హులు ఎవరూ మిగిలిపోకూడదంటూ ముఖ్యమంత్రి జగన్ తీసుకుంటున్న చొరవ ఆయన గొప్ప ఆలోచనా ధృక్పథాన్ని వెల్లడిస్తోందని చెప్పారు. పేదరికాన్ని నిర్మూలించాలనే ఆయన అంకితభావాన్ని వెల్లడిస్తోందన్నారు. నగదు బదిలీ పథకాల్లో భాగంగా నేరుగా మహిళల ఖాతాల్లోకి పారదర్శకంగా జమ చేయడం, గృహ నిర్మాణంలో మహిళలకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా అన్ని రకాలుగా కుటుంబం సుస్థిరమవుతుందని తెలిపారు.



## స్టీల్‌ప్లాంట్‌పై విజయసాయిరెడ్డి కీలక ప్రసంగం

ఢిల్లీ: ప్రైవేటీకరణకు పెద్ద బాధిత రాష్ట్రం ఆంధ్రప్రదేశేనని వైఎస్సార్‌సీపీ ఎంపీ విజయసాయిరెడ్డి అన్నారు. సోమవారం ఆయన రాజ్యసభలో ఫైనాన్స్ బిల్లుపై జరిగిన చర్చలో ప్రసంగించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తున్నామన్నారు. "ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో స్టీల్ ప్లాంట్‌కి వెయ్యి కోట్ల లాభాలు వచ్చాయి. లాభాల్లో ఉన్న పీఎస్‌యూలను ప్రైవేటీకరణ చేయవద్దు. సొంత గనులను కేటాయించకపోవడం, హక్కులను పునర్వ్యవస్థీకరించకపోవడం వల్లే విశాఖ స్టీల్ ప్లాంట్ నష్టాల్లోకి వెళ్లిందని" ఎంపీ అన్నారు. నేషనల్ పెన్షన్ స్కీమ్‌లో ఎలాంటి సంస్కరణలు చేయలేక పోవడం శోచనీయం. హెల్త్ ఇన్సూరెన్స్ పైన జీఎస్టీ తగ్గించాలని విజయసాయి రెడ్డి డిమాండ్ చేశారు.

## మాజీ ప్రధాని భార్యకు ఐటీ నోటీసులు



బెంగళూరు: మాజీ ప్రధాని హెచ్.డి.దేవెగౌడ భార్య చెన్నమ్మకు ఆదాయం పన్ను శాఖ నోటీసులు ఇచ్చింది. ఆమె ఆస్తికి సంబంధించి ఐటీ శాఖ ఈ నోటీసులిచ్చింది. ఈ విషయాన్ని దేవెగౌడ–చెన్నమ్మ దంపతుల కుమారుడు, కర్ణాటక మాజీ మంత్రి హెచ్‌డీ రేవన్న సోమవారంనాడు తెలిపారు. భుజం తట్టిన సీఎం"వారిని (ఐటీ) నోటీసులు ఇవ్వనీయండి. ఇప్పుడు మా అమ్మకు నోటీసులిచ్చారు. మా భూమిలో మేము చెరకు పండిస్తున్నాం. వాళ్లు వచ్చి చూడొచ్చు" అని హసన్ జిల్లాలో మీడియాతో మాట్లాడుతూ రేవన్న చెప్పారు. ఐటీ నోటీసులు ఇచ్చింది ఒక మాజీ ప్రధాని సతీమణికి అని, ఆ విధంగా చేసి ఉండకూడదని మాత్రం తాను చెప్పనని అన్నారు. ప్రతి ఎకరా భూమిలో తాము ఎలాం పంట పండిస్తున్నామో అధికారులు వచ్చి చూస్తే బాగుంటుదన్నారు.నాకు సమాచారం లేదు: కుమారస్వామి కాగా, తన తల్లికి నోటీసు ఇచ్చినట్టు తనకు ఎలాంటి సమాచారం లేదని దేవెగౌడ మరో కుమారుడు, మాజీ ముఖ్యమంత్రి హెచ్‌డీ కుమారస్వామి అన్నారు. ఒకవేళ నోటీసులిచ్చి ఉంటే ఆందోళన పడాల్సినదేమీ లేదని, తమ కుటుంబంలో ఏ పని జరిగినా అందరికీ తెలిసే జరుగుతుందని, దాపరికాలు ఉండవని బెంగళూరులో విలేఖరులతో మాట్లాడుతూ ఆయన వ్యాఖ్యానించారు. నోటీసులకు తగిన సమాధానం ఇస్తామని చెప్పారు. 60 ఏళ్ల రాజకీయ జీవితంలో దేవెగౌడ ఎప్పుడూ డబ్బుకు ప్రాధాన్యం ఇవ్వలేదని, తాము కూడా అంతేనని తెలిపారు. కాగా, ఈ నోటీసులపై ఐటీ శాఖ ఇంకా స్పందించాల్సి ఉంది.

## వైజాగ్ మెట్రో రైలు ప్రాజెక్ట్‌పై కేంద్రం ప్రకటన



ఢిల్లీ: ఏపీలోని వైజాగ్ మెట్రో రైలు ప్రాజెక్ట్‌పై కేంద్రం కీలక ప్రకటన చేసింది. వైజాగ్ మెట్రో కోసం ఏపీ ఎలాంటి ప్రతిపాదనను సమర్పించలేదని కేంద్రం పేర్కొంది. ఈ విషయాన్ని రాజ్యసభలో కేంద్ర మంత్రి హరిదీప్ సింగ్ పూరీ వెల్లడించారు. మెట్రో రైలు ప్రాజెక్ట్ కోసం 2017లో ప్రతిపాదనను సమర్పించాలని ఏపీని కోరామని కేంద్ర మంత్రి తెలిపారు. అయితే ఇప్పటివరకూ ఎటువంటి ప్రతిపాదన రాలేదని కేంద్రం పేర్కొంది. గతంలో రూ. 12,345 కోట్లతో 42.55 కిలోమీటర్ల పొడవుతో మెట్రో రైలు నెట్‌వర్క్ కోసం గతంలో ప్రతిపాదనను ఏపీ సమర్పించిందని కేంద్రం తెలిపింది. అయితే తర్వాత దానిని కొనసాగించలేదని కేంద్రం పేర్కొంది.

ప్రజా సమస్యలను మీడియా ద్వారా
ఎత్తిచూపుతూ మీడియా అధిపతిగా
ఎదగాలనుకుంటున్నారా?
అయితే రండి.
రెండు తెలుగు రాష్ట్రాల లోని 294
నియోజకవర్గాల్లో 294 మంది నాయకులు గాని
గ్రూపులుగా గాని ఆయా నియోజకవర్గాల్లో
మీడియా అధిపతులుగా చేస్తున్న ఏకైక ఛానల్
మాస్టర్ కి టీవీ ఛానల్ (అంబేద్కర్ టీవీ ఛానల్)
రండి... కదలి రండి... చేయి చేయి కలుపుదాం
అంబేద్కర్ కలలు కన్న రాజ్యాధికారాన్ని
(Master Key) సాధిద్దాం

వివరాలకు సంప్రదించండి
AP : 88869 11944
TS : 76600 27678, 88860 90484

# విభజనలో విన్యాసాలు..!

(మొదటిపేజీ తరువాయి)

ఈ నియోజకవర్గాలు, వీటి పరిధిలోని మండలాలతో రాజంపేట జిల్లాగా ఏర్పాటు చేయాలి. అయితే సర్కారు అన్నమయ్య పేరిట జిల్లానే ఏర్పాటు చేసింది. తంబళ్లపల్లె, పీలేరు మండలాలను అన్నమయ్య జిల్లాలోనే కొనసాగించిన సర్కారు పుంగనూరును మాత్రం చిత్తూరు పరిధిలోకి తీసుకొచ్చారు. – చిత్తూరు లోక్‌సభ పరిధిలో ఉన్న చంద్రగిరిని తిరుపతి కేంద్రంగా ఏర్పాటయ్యే శ్రీ బాలాజీ జిల్లాలో చేర్చాలని ప్రతిపాదించారు. ఇదేం తిరుపతి లోక్‌సభ పరిధిలోనిది కాదు. కేవలం తిరుపతికి దగ్గరగా ఉంటుందనే ఈ నిర్ణయం తీసుకున్నారా? నగరిని కూడా తిరుపతిలో కలుపాలని అధికారపార్టీ ఎమ్మెల్యే రోజా కోరుతున్నారు. ఈ విషయంలో ఎందుకు సానుకూల నిర్ణయం తీసుకోలేదు?– నంద్యాల లోక్‌సభ నియోజకవర్గం పరిధిలో ఉన్న పాణ్యం, గడివేముల మండలాలను కొత్తగా ప్రతిపాదించిన ఆ జిల్లాలో కలపాలి. ఆ రెండూ నంద్యాలకు సమీప మండలాలే. కానీ వాటిని కర్నూలులో కలపడం వల్ల ఆ మండలాల ప్రజలు కనీసం 60 కిలోమీటర్లుపైనే ప్రయాణించి జిల్లా కేంద్రానికి చేరుకోవాలి. ఒకే లోక్‌సభ..ఒకే జిల్లా అన్న సూత్రాన్ని ఉల్లంఘించడంలోని ప్రజాప్రయోజనం ఏమిటి? ఇందులోనూ అధికారపార్టీ నేతల ఒత్తిళ్లు పనిచేశాయని ప్రజల నుంచి విమర్శలు వస్తున్నాయి. – నెల్లూరు జిల్లాలోని సర్వేపల్లి తిరుపతి లోక్‌సభ పరిధిలో ఉంది. సర్కారు సూత్రీకరణ ప్రకారం శ్రీబాలాజీ జిల్లాలో ఆ మండలాన్ని కలుపాలి. కానీ అందుకు భిన్నంగా నెల్లూరు జిల్లాలోనే కొనసాగించారు. ఇందుకు కారణం ఏమయి ఉంటుంది? – అనంతపురం జిల్లా రాప్తాడు నియోజకవర్గానికి ఓ ప్రత్యేకత ఉంది. తెలుగుదేశం నేత పరిటాల రవీంద్ర సొంత ప్రాంతం కావడమే ఆ విశేషం. ఆయన మండలం రామగిరి కూడా ఇదే నియోజకవర్గంలో ఉంది. హిందూపురం లోక్‌సభ పరిధిలో ఉన్న రాప్తాడు నియోజకవర్గాన్ని పూర్తిగా అనంతపురం జిల్లాలో కలపాలని ప్రతిపాదించారు. రామగిరి మండలాన్ని మాత్రం కల్యాణదుర్గం రెవెన్యూ డివిజన్‌లో కలిపారు. ఏం జరిగిందో సులువుగానే అర్థమవుతోంది. అయితే, హిందూపురం లోక్‌సభను జిల్లాగా ఏర్పాటు చేసి ప్రధాన కేంద్రంగా పుట్టపర్తిని ప్రకటించారు. రాజకీయంగా తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా నిలుస్తున్న హిందూపురం హెడ్‌క్వార్టర్స్‌గా ఉండలేకపోవడానికి కారణం?– ఎస్ కోట విశాఖ పార్లమెంట్‌లో ఉంది. దాన్ని విజయనగరంలో కలిపారు. అరకు లోక్‌సభ పరిధిలో సాలూరు, పార్వతీపురం, కురుపాం పాలకొండ ఉన్నాయి. వీటిని మన్యం పేరిట పార్వతీపురం కేంద్రంగా ఏర్పాటు చేసే జిల్లాలో కలుపాలని ప్రతిపాదించారు.– ప్రాథమిక నోటిఫికేషన్ ద్వారా కదిరి డివిజన్ రద్దుకు ప్రతిపాదించారు. కానీ ఒత్తిళ్లు రావడంతో ఆ డివిజన్‌ను కొనసాగిస్తూ ధర్మవరాన్ని రద్దుచేయడానికి ప్రతిపాదించారు. ఏ ప్రాతిపదికన రద్దుచేశారు? హేతుబద్ధత ఏమిటి? ప్రజల బాధలను గాలికొదిలేశారుఒక లోక్‌సభ నియోజకవర్గాన్ని ఒకే జిల్లాలో ఎందుకు కొనసాగించలేదన్నదానికి సర్కారు పెద్దలు అనేక భాష్యాలు చెబుతున్నారు. సామాన్యుడికి అర్థంకాని సామాజిక లెక్కలు చెబుతున్నారు. కానీ, ప్రజల ఇతిబాధలు, ఎదుర్కొనే సమస్యలను ఇసుమంతైనా పట్టించుకోలేదు. – అనంతపురం జిల్లాలోని మడకశిర ప్రాంతం కర్ణాటకకు సరిహద్దుగా ఉంది. బాగా వెనుకబడిన ప్రాంతమిది. అది హిందూపురానికి దగ్గరగా ఉంటుంది. కానీ పుట్టపర్తిని జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయాలని ప్రతిపాదించడంతో ఆ ప్రాంత ప్రజలు 100 కిలోమీటర్లపైనే ప్రయాణం చేసి అక్కడకు వెళ్లాల్సి ఉంటుంది. – నెల్లూరు జిల్లాలోని కలువాయి మండలాన్ని శ్రీ బాలాజీ జిల్లాలో కలపాలని ప్రతిపాదించారు. ఇది నెల్లూరుకు 65 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఇప్పుడు ఆ ప్రాంత ప్రజలు తిరుపతికి వెళ్లాలంటే 140 కిలోమీటర్ల దూరం ప్రయాణించాలి. కనీసం రెండు మూడు బస్సులు మారాలి. రాపూర్, సైదాపురం, డక్కిలి బాలయపల్లి మండలాలది అదే పరిస్థితి. గూడూరు నియోజకవర్గం పరిధిలోని కోట, వాకాడు, చిల్లకూరు మండలాలు తిరుపతికి 100 కిలోమీటర్ల దూరంలో ఉన్నాయి. నెల్లూరయితే 45–50 కిలోమీటర్ల దూరమే. – కృష్ణా జిల్లా పెనమలూరు మచిలీపట్టణం లోక్‌సభ పరిధిలో ఉంది. కానీ అది విజయవాడ నగరానికి చాలా దగ్గరగా ఉంటుంది. పెనమలూరులోని కానూరు విజయవాడలో భాగంగా ఉంటుంది. ఈ మండలాన్ని మచిలీపట్టణం జిల్లాలో ప్రతిపాదించారు. ఈ ప్రాంత ప్రజలు అర్థగంటలో విజయవాడకు చేరుకోగలరు. కానీ ఇప్పుడు 50–60 కిలోమీటర్లకుపైనే ప్రయాణం చేసి బందరుకు వెళ్లాలి. గన్నవరం మండలం పరిస్థితీ ఇంతే. విజయవాడ నగరంతోపాటు ఈ మండలం అభివృద్ధి చెందుతోంది. విమానాశ్రయం కూడా ఉంది. ఇప్పుడు లోక్‌సభ నియోజకవర్గం పేరిట మచిలీపట్టణంలో కలిపారు. ఈ ప్రాంత ప్రజలు మచిలీపట్టణం వెళ్లాలంటే 70 కిలోమీటర్లకుపైనే ప్రయాణం చేయాలి. విజయవాడకు వచ్చి అక్కడి నుంచి మచిలీపట్టణం వెళ్లాలి. రామవర ప్పాడు కూడా అంతే. నగరంలో భాగంగా ఉన్న ఈ ప్రాంతం ఇప్పుడు మచిలీపట్టణం జిల్లాలో ప్రతిపాదించారు. జిల్లా కేంద్రానికి వెళ్లాలంటే 70 కిలోమీటర్ల దూరం ప్రయాణించాలి. అదే విజయవాడ అయితే, 10 నిమిషాల్లోనే కలెక్టరేట్, డీపీవోలకు వెళ్లగలరు. మచిలీపట్టణం అయితే విజయవాడ మీదుగా గంటన్నర ప్రయాణం చేయాల్సి ఉంటుంది. – అగిరిపల్లి మండలం కృష్ణాజిల్లాలో ఉంది. విజయవాడకు సమీపంలో ఉంది. ఇప్పుడు ఈ మండలాన్ని ఏలూరు జిల్లా పరిధిలోకి తీసుకొచ్చారు. ద్వారకా తిరుమల... రాజమహేంద్రవరానికి 78 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఏలూరుకు 45 కిలోమీటర్ల దూరంలో ఉంది. కానీ దానిని రాజమహేంద్రవరంలో కలిపారు. – ఎస్ కోట విశాఖ పార్లమెంట్ పరిధిలో ఉంది. దాన్ని విజయనగరంలో కలిపారు. అరకులో సాలూరు, పార్వతీపురం, కురుపాం, పాలకొండ ఉన్నాయి. వీటిని పార్వతీపురంలో కలిపారు. దీంతో ఒకే జిల్లాలోకి రెండు ఐటీడీఏలు వచ్చినట్లయింది. అయితే, సీతంపేట ఐడీడీఏను తొలగిస్తారని చెబుతున్నారు.

## మాజీఎమ్మెల్యే నారాయణరెడ్డి అక్రమఅరెస్టు అప్రజాస్వామికం



ఒంగోలు, మార్చి28, ప్రజాపాలన : శాంతియుత ఉద్యమాలపై, అధికారాన్ని అడ్డంపెట్టుకుని, అణచివేయాలని చూడడంతగదని, కొండేపి శాసన సభ్యులు డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి అన్నారు. మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి మార్కాపురం జిల్లా సాధన కోసం, శాంతియుతంగా సైకిల్ ర్యాలీ నిర్వహిస్తుంటే, ప్రభుత్వం పోలీసులతో అక్రమంగా అరెస్ట చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యంలో ప్రజల హక్కుల కోసం, శాంతియుత ర్యాలీ చేయడాన్ని, ఉక్కుపాదంతో అణచివేయాలని చూడడం ప్రభుత్వానికి మంచిది కాదన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడుతూ అరాచక విధ్వంసకర పాలన సాగిస్తుందన్నారు. ప్రజల హక్కులను కాలరాయాలని చూస్తే, ప్రభుత్వానికి ప్రజాక్షేత్రంలో తగిన గుణపాఠం చెప్పక తప్పదన్నారు.ఒక మాజీ శాసన సభ్యునిగా ప్రజలపక్షాన,పోరాటం చేస్తున్న నారాయణరెడ్డిని అరెస్ట్ చేసి,మానసికంగా ఇబ్బందులకు గురి చేయడం, ప్రభుత్వం తక్షణమే మాను కోవాలన్నారు. తిరునాళ్లలో ప్రభలకు అనుమతిస్తున్న ప్రభుత్వం, జిల్లాసాధన కోసం శాంతియుతంగా సైకిల్ ర్యాలీ చేస్తున్న వ్యక్తులపై అక్రమ అరెస్టులుచేసి దాడులకు పాల్పడడం ఏమిటని ప్రశ్నించారు. ఒక పౌరునిగా శాంతియుతర్యాలీ చేసే హక్కు ఉందన్నారు. ప్రభుత్వం ప్రతిపక్షా లపై కక్షపూరితంగా వ్యవహరిస్తూ, అక్రమ అరెస్టులకు పాల్పడుతూ, అధికార దుర్వినియోగం చేస్తోందన్నారు. ప్రజల హక్కులను గౌరవించాల్సిన ప్రభుత్వం, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందన్నారు. ప్రభుత్వం ప్రజాసమస్యలను పరిష్కరించడం చేతకాక, ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తోందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రజల ఆశలు ఆకాంక్షలకు వ్యతిరేకంగా నిరయాలు తీసుకుంటూ, నియంతలా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.ప్రజలపై నియంత ధోరణిని అమలుచేస్తూ,హిట్లర్ పాలనను తలపించేలా పాలన సాగిస్తున్నాడన్నారు. ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న, ప్రభుత్వానికి త్వరలో గుణపాఠం తప్పదన్నారు. నారాయణరెడ్డిని తక్షణమే బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రకాశం పశ్చిమప్రాంత ప్రజల కలలసౌదా మార్కాపురంజిల్లాను ఏర్పాటు చేయాలన్నారు.అధికారం ఉపయోగించి ఉద్యమా లను అణచివేయాలనిచూస్తే,ఉవ్వెత్తున ఎగిరివస్తుందన్నారు.ఇప్పటికైనా సీఎంజగన్ ప్రజలఆకాంక్షలకు, అనుగుణంగా నడుచుకోవాలన్నారు

## రక్త దానం మరొకరికి ప్రాణ దానం

**రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల సెక్రటరీ పోలుదాసు రామకృష్ణ**



చీరాల, మార్చి28, ప్రజాపాలన : రక్తదానం మరొకరికి ప్రాణ దానమని, రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల సెక్రటరీ పోలుదాసు రామకృష అన్నారు.చీరా ల రోటరీ సామాజిక భవనం నందు మెగా పవన్ స్టార్ రామచరణ్ 36 వ జన్మదినం సందరరేగా, చిరంజీవి యువత, రోటరీ క్లబ్ ఆఫ్ చీరా ల ల సంయుక్త ఆధ్వర్యంలో, మామిడాల శ్రీనివాసరావు సారధ్యంలో, రక్త దాన శిబిరం ఏర్పాటు చేయగా,పలువురు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల సెక్రటరీ పోలుదాసు రామకృష మాట్లాడుతూ, రక్తదానం చేయుట వలన ఇతరుల ఆరోగ్యం కాపాడటమే కా కుండా మన ఆరోగ్యం, మానసిక, శారీరక ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందన్నారు.రామ చరణ్ జన్మదిన వేడుకలలో భాగంగా, తొలుత కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో అమరా వీరాంజనేయులు, పోలుదాసు వెంకట ఫణి కుమార్, చీరాల కృషమూర్తి, గూడూరి శివరామప్రసాద్, మార్కండేయులు,అనుమకొండ కిషోర్,మామిడాలసుబ్బారావు, సత్యనారాయణ ,శ్రీను,డాక్టర్. సుభాషిణి, అన్నంరాజు సుబ్బారావు,సిబ్బంది, అభిమానులు పాల్గొన్నారు.

## మరువలేని మిత్రుడు

(మొదటిపేజీ తరువాయి)

నాకన్నా వయసులో గౌతమ్ ఏడాది పెద్ద అయినా ఎక్కడా కూడా తాను పెద్ద అనే భావం మనసులో ఉండేది కాదు. నన్ను ఒక సోదరుడిలా, అన్నగా భావించేవాడు. నువ్వు చేయగలుగుతావు.. మేమంతా ఉన్నామని నన్ను తట్టి ప్రోత్సహించేవాడు. అలాంటి ఒక మంచి వ్యక్తిని పోగొట్టుకోవడం ఈ రోజుకు కూడా జీర్ణం చేసుకోలేని అంశం.

నాతోనే రాజకీయ అడుగులు

రాజకీయాల్లోకి గౌతమ్‌రెడ్డిని నేనే తీసుకొచ్చా. నేను అడుగులు వేస్తేనే తను అడుగులు వేశాడు. ఆ తర్వాత ఒక మంచి రాజకీయ నాయకుడిగా ఎదిగాడు. రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి పదవి చేపట్టి పరిశ్రమలు, ఐటీ, స్కిల్ డెవలప్‌మెంట్‌తో పాటు దాదాపు ఆరు శాఖలను సమర్థంగా నిర్వహించాడు. రాష్ట్రానికి పరిశ్రమలు తేవాలని తపించాడు. అందులో భాగంగానే దుబాయ్ వెళ్లేముందు నాకు కనిపించాడు. తిరిగి రాగానే నన్ను కలిసేందుకు సమయం ఇవ్వాలని కూడా అడిగాడు. ఆలోపే ఈ దురదృష్టకర సంఘటన జరిగింది. మంచి స్నేహితుడిని, మంచి వ్యక్తిని పోగొట్టుకున్నాం కానీ.. ఆ కుటుంబానికి నేనే కాదు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మొత్తం తోడుగా ఉంటుంది. ఆ కుటుంబానికి దేవుడి తోడుగా ఉండాలని, అన్ని రకాలుగా మంచి జరగాలని కోరుకుంటున్నా.

## ‘మీలో ఎవరు లెజెండ్ బహుజన్” కార్యక్రమానికి రూ.1,00,000లు స్పాన్సర్ షిప్ ప్రకటించిన పార్స్ ఆంధ్ర ప్రదేశ్ ఇంచార్జ్, సిడబ్ల్యుసి మెంబర్, మరియు స్పెక్ట్ చైర్మన్ గూడూరు సీతామహాలక్ష్మి



విశాఖపట్టణం 28 మార్చి (ప్రజాపాలన ప్రతినిధి) :బహుజనుల చరిత్రలు భావితరాలకు తెలియజేసే ఉద్దేశ్యంతో మాస్టర్ కీ (అంబేద్కర్) టివి ఛానల్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం “మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ప్రశ్న మాది లక్ష మీది” అనే కార్యక్రమానికి పార్స్ ఆంధ్ర ప్రదేశ్ ఇంచార్జ్, CWC MEMBER మరియు అఖిలభారత అవయవ శరీర దాతల సంఘం వ్యవస్థాపకురాలు (స్పెక్ట్ ) చైర్మన్, గూడూరు సీతామహాలక్ష్మి లక్ష రూపాయలు ( రూ. 1,00,000.లు) స్పాన్సర్ షిప్ ను ప్రకటించారు. బహుజనులందరూ ఏకతాటిపైకి వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆవిడ బహుజనులకు పిలుపునిచ్చారు.

## పార్స్ ప్రొద్దుటూరు నియోజకవర్గ మైనారిటీ విభాగం అధ్యక్షులు గా జక్కల కృపకుమార్ నియామకం



మార్చి, 28 ప్రజాపాలన ప్రతినిధి: పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి (పార్స్) ప్రొద్దుటూరు నియోజకవర్గ మైనారిటీ విభాగం అధ్యక్షులు గా జక్కల కృపకుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు ప్రొద్దుటూరు నియోజకవర్గం అధ్యక్షులు గా జక్కల కృపకుమార్ ను షేక్ హుసేనయ్య నియమిస్తు ఉత్తర్వులు జారీ చేశారు. మీరు మీ పరిధిలొ రాజకీయ అవగాహన ముఖ్య నాయకులతో కమిటీలను నియమించడంతో పాటు బహుజన వాదాన్ని బలపరిచే వివిధ రంగాలలో పని చేస్తున్న వారిని పార్స్ అనుబంధ సంఘాలుగా మీ పరిధిలొ నియమించి, రెండు విభాగాల మధ్య సమన్వయ పరిచి వారందరి సహకారంతో బహుజన రాజ్యాధికారాన్ని సాధించాలని ఈ సంధర్బంగా ఆయన పేర్కొన్నారు. జక్కల కృపకుమార్ పట్ల పలువురు బహుజనులు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేసారు. కడప పార్లమెంట్ అధ్యక్షులు జాకట విజయ్ శేఖర్ అభినందనలు అందచేసారు.

## పార్స్ మైదుకూరు మండల అధ్యక్షులు గా వెదురూరు షేక్ మహబూబ్ బాషా నియామకం



మార్చి, 28 ప్రజాపాలన ప్రతినిధి: పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి (పార్స్) మైదుకూరు మండల అధ్యక్షులు గా వెదురూరు షేక్ మహబూబ్ బాషా నియమితులయ్యారు. ఈ మేరకు మైదుకూరు నియోజకవర్గం అధ్యక్షులు గా షేక్ మహబూబ్ బాషాను గాలిసాహెబ్ మహబూబ్ షరీఫ్ నియమిస్తు ఉత్తర్వులు జారీ చేశారు. మీరు మీ పరిధిలొ రాజకీయ అవగాహన ముఖ్య నాయకులతో కమిటీలను నియమించడంతో పాటు బహుజన వాదాన్ని బలపరిచే వివిధ రంగాలలో పని చేస్తున్న వారిని పార్స్ అనుబంధ సంఘాలుగా మీ పరిధిలొ నియమించి, రెండు విభాగాల మధ్య సమన్వయ పరిచి వారందరి సహకారంతో బహుజన రాజ్యాధికారాన్ని సాధించాలని ఈ సంధర్బంగా ఆయన పేర్కొన్నారు. వెదురూరు షేక్ మహబూబ్ బాషా పట్ల పలువురు బహుజనులు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేసారు

## తెదేపా 40వసంతాలు వేడుకలను ఘనంగా నిర్వహించాలి

**తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి**



పర్చూరు,మార్చి28, ప్రజాపాలన : తెలుగోడి ఆత్మగౌరవాన్ని చాటేందుకు,అన్న స్వర్గీయ నందమూరి తారకరామారావు, తెలుగుదేశంపార్టీ స్థాపిం చి, మార్చి29వ తేదీనాటికి, 40వసంతాలు పూర్తి చేసుకుని,41 వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందరరేగా,41వ ఆవిరావ దినోత్సవ వేడుకలను, బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని, తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పిలుపునిచ్చారు.తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారకరామారావు,తెలుగు దేశంపార్టీని తెలుగుప్రజల ఆత్మగౌరవాన్ని చాటేందుకు, పార్టీని స్థాపించారన్నారు.ప్రజలకు కూడు, గూడు, గుడ్డ కల్పించాలనే లక్ష్యంతో,సమా జమే దేవాల యం ప్రజలేదేవుళ్లు అనే నినాదంతో, చరిత్రనుతిరగరాశారని గుర్తు చేశారు.ఆయన ఆశయాలకనుగుణంగా,అధినేత చంద్రబాబు అహర్నిశలు శ్రమిస్తున్నారని పేర్కొన్నారు. పసుపు జెండా పండుగను బాపట్ల పార్లమెంట్ పరిధిలోని, అన్ని నియోజకవర్గంలోని ప్రతి గ్రామ గ్రామానా 41వ ఆవిరావ దినోత్సవవేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించాలన్నారు.ప్రతిగ్రామంలో తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని, ఔన్న త్యాన్ని చాటిన మనవసువుజెండాను నగర్వంగాఎగురవేయాలని పేర్కొన్నారు.తెలుగుప్రజలందరూ ఈపండుగలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. .తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులను ఘనంగా సన్మానించుకోవాలన్నారు.పార్టీకి విధేయులుగా పనిచేసి, పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించిన సీనియర్ నాయకులను సన్మానించడం మన సాంప్రదాయం, వారికి ఇచ్చే అపూర్వ గౌరవం అన్నారు.

## ప్రజా సంక్షేమం కోరే ఎమ్మెల్యే కరణం బలరాం



చీరాల, మార్చి28, ప్రజాపాలన : భూముల రీ సర్వే వలన ఇరుగు పొరుగుల మధ్య హద్దులకు సంబంధించిన,వివాదాలకు తావు ఉండ దని, ప్రజా సంక్షేమం కోరి, ఎమ్మెల్యే కరణం బలరాంకృష్ణమూర్తి ఆదేశాలమేరకు, రెవెన్యూ అధికారులు సర్వే చేపట్టడం హర్షణీయమని, వైసిపి సీనియర్ నాయకులు ఆసాది అంకాళ రెడ్డి, పృద్వి ధనంజయ లు అన్నారు.చీరాల మండలంకు సంబంధించిన భూముల రీ సర్వే కార్యక్రమం లో భాగంగా, చీరాలమండలం రెవెన్యూ గ్రామము యొక్క బోర్డర్ కు సంబంధించి,సర్వే ఆఫ్ ఇండియా, మండ ల సర్వేయర్,గ్రామసర్వేయర్స్, తదితరులు సర్వే నిర్వహించారు. కార్యక్రమాన్ని వైఎస్ఆర్‌కాంగ్రెస్‌పార్టీ ముఖ్య సీనియర్‌నాయకులు ఆసాది అంకాలరెడ్డి, పృద్వి ధనుంజయ, చీరాలనగర్ (పాతచీరాల) గ్రామానికి సంబంధించిన గ్రామపెద్దలు, మరియు ఇతర నాయకులు పర్యవేక్షించారు.

## వేటపాలెం పిహెచ్‌సి కి మందులు, మాస్కులు అందించిన పట్టభద్రుల సంఘం



వేటపాలెం,మార్చి28, ప్రజాపాలన :పట్టభద్రుల సంఘం ఆధ్వర్యంలో,వేటపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంసిబ్బందికి,మందులు, మాస్కులు అనంత భారత్ క్యాష్యు ప్రొడక్ట్స్ ప్రాంగణంలో,సూపర్‌వైజర్ కన్నయ్య (వెంకటేశ్వర్లు), అబ్రహం, సురేష్, పిచ్చయ్యలకు అందజేశారు.ఈ సందరరేగా సంఘం అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు మాట్లాడుతూ, పట్టభద్రుల సంఘం ప్రధాన అంశం పేదలకుమందులు అందచేయుట మరియు పర్యావరణ సంరక్షణ, విద్యకు చేయూత నివ్వడమన్నారు. కార్యక్రమం లో సంఘం సభ్యులు నున్నా శివ ప్రసాద రావు, వంకా శ్రీనివాసరావు, కరణం మురళీ కృష?, వాక రాముడు, బొడ్డు సుబ్రహ్మణ్యం, పూల శ్రీనివాస రావు, మస్తానరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది మాట్లాడుతూ, వేటపాలెం కేంద్రానికి సంఘం అందిస్తున్న సేవలను కొనియాడారు.

# శ్రీ వెదురుపర్తి వెంకటరత్నం చారిటీస్ సేవలు ప్రశంసనీయం: ఎమ్మెల్యే మల్లాది విష్ణు

## ఎమ్మెల్యే చేతుల మీదుగా పేద విశ్వబ్రాహ్మణ విద్యార్థులకు రూ. లక్షా 20 వేల ఉపకార వేతనాల పంపిణీ

విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి : పేద విద్యార్థుల చదువులకు అండగా నిలిచేలా సామాజిక బాధ్యతగా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్న శ్రీ వెదురుపర్తి వెంకటరత్నం చారిటీస్ సేవలు ఆదర్శనీయమని సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు మల్లాది విష్ణు అన్నారు. గవర్నర్ పేటలోని రూరల్ ఎంపిడిఓ మీటింగ్ హాల్ నందు పేద విశ్వ బ్రాహ్మణ విద్యార్థులకు ఉపకార వేతనాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్య అనేది కుటుంబంతో పాటు సమాజాన్ని కాపాడుతుందని ప్రగాఢంగా నమ్మిన వ్యక్తి శ్రీ వెదురుపర్తి వెంకటరత్నం గారని కొనియాడారు. ప్రతిభ ఉండి ఆర్థిక స్థోమత లేక చదువులకు



దూరమవుతున్న పేద విద్యార్థులకు గత 50 ఏళ్లుగా శ్రీ వెదురుపర్తి వెంకటరత్నం చారిటీస్ అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ఈ ఉపకారవేతనాలు విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని వ్యాఖ్యానించారు. కనుక ప్రతి ఒక్కరూ విద్యకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. కమిటీ సభ్యులు కూడా ఖర్చులు తగ్గించుకుని.. ఆదాయం పెంచే దిశగా రానున్న రోజుల్లో పనిచేయాలని సూచించారు. అలా పెంచిన ఆదాయాన్ని పేద విద్యార్థుల చదువులకు వినియోగించాలని కోరారు. ప్రతిఒక్కరూ చదువుకోవాలనే శ్రీ వెదురువర్తి వెంకటరత్నం ఆశయాలను సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం నెరవేరుస్తోందని మల్లాది విష్ణు పేర్కొన్నారు. పిల్లల చదువు తల్లిదండ్రులకు భారం కాకూడదని, పేదరికంతో ఏ ఒక్క విద్యార్థి కూడా చదువుకు దూరం కాకూడదనే సదుద్దేశంతో.. అనేక పథకాలను విద్యార్థులకు జగనన్న ప్రభుత్వం చేరువ చేయడం జరిగిందన్నారు. ఒక్క సెంట్రల్ నియోజకవర్గంలోనే 38,427 మంది విద్యార్థులకు అమ్మఒడి పథకాన్ని అందించామన్నారు. 14,188 వేల మంది విద్యార్థులకు పాఠశాలలు మొదలైన రోజే పుస్తకాలు, యూనిఫారాలతో సహా మొత్తం 7 రకాల వస్తువులతో కూడిన కిట్లను 'జగనన్న విద్యాకానుక'గా అందజేయడం జరిగిందన్నారు. ఇవేగాక విద్యాదీవెన, జగనన్న గోరుముద్ద, వసతి దీవెన వంటి పథకాలను దిగ్విజయంగా అమలుచేస్తున్నారన్నారు. కనుక ప్రతిఒక్కరూ శ్రద్ధగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం ఒకటి నుంచి పదవ తరగతి వరకు చదువుతున్న 60 మంది విశ్వబ్రాహ్మణ విద్యార్థినీ విద్యార్థునులకు ఒక్కొక్కరికి రూ. 2 వేలు చొప్పున రూ. లక్షా 20 వేల ఉపకార వేతనాలను అందజేశారు. కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ తోలేటి (శ్రీకాంతాచారి, కార్యనిర్వహణాధికారి ఎన్.అరుణ, కమిటీ ఛైర్మన్ శీమల నారాయణరావు, ధర్మకర్తలు కొమ్ముచంటి, కొలకలేటి రమణి, వడ్లాని పూర్ణిమలత, కోలగంటి మల్లేశ్వరి, కొమరవోలు సోమ సుందరం, నల్లగట్ల రాధ, విద్యార్థులు పాల్గొన్నారు.

# దిరిశం ప్రభాకరరావు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ప్రజలకు మరిన్ని సేవలు చేయాలి: వల్లభనేని సత్యనారాయణ (నాని)

ఉయ్యూరు ప్రజాపాలన ప్రతినిధి : వేసవికాలంలో ప్రజలకు దాహం తీర్చడానికి ఉయ్యూరు బస్టాండు నందు చల్లని మినరల్ వాటర్ చలివేంద్రం దిరిశం




ప్రభాకరరావు చారిటబుల్ ట్రస్ట్ ఆద్వర్యంలో ఇన్కంట్యాక్స్ కమిషనర్ దిరిశం సుధాకరరావు ఐఆర్ఎస్ తిరువూరు మాజీ శాసనసభ్యులు దిరిశం పద్మజ్యోతి సహకారంతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఉయ్యూరు నగర పంచాయతీ చైర్మెన్ వల్లభనేని సత్యనారాయణ (నాని) ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పేదలకు మరిన్ని సేవలు అందించాలని బస్టాండు దగ్గర చలివేంద్రం ఏర్పాటు చేసినందుకు దిరిశం సుధాకరరావు కు అభినందనలు తెలిపారు.లిచలివేంద్రం ట్రస్ట్ ఆర్గనైజర్స్ యంజి రవి పినమాల నాగ కుమార్ పర్యవేక్షణలో రెండు నెలలు పాటు చలివేంద్రం నిర్వహణ జరుగుతుంది.లిఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ సోలే సురేష్ బాబు కౌన్సిలర్లు గుంజా సుధాకర్ బాబు తెనాలి పద్మావతి అన్వర్ బేగ్ వ్యాపారవేత్త నేరేళ్ళ గుప్తా దిరిశం ప్రేమాకరరావు దిరిశం జ్యోతిర్మయి తిరమలశెట్టి వాసు మట్టా జగ్జీవన్ రావు మట్టా హనోక్ కొక్కిలిగడ్డ ప్రదీప్ పచ్చిగళ్ళ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కంభంపాడు గ్రామం లో జనసేన పార్టీ లోకి వచ్చిన 25 కుటుంబాలు



వినుకొండ మార్చి 28(ప్రజాపాలన ప్రతి నిధి): నియోజకవర్గంలోని నూజెండ్ల మండలం కంభంపాడు గ్రామంలోని 25 కుటుంబాలు జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారి సిద్ధాంతాలు నచ్చి, స్థానికంగా పార్టీ కోసం బలంగా పనిచేస్తున్న నియోజకవర్గ సమన్వయకర్త శ్రీ నిశ్శంకరావు. శ్రీనివాసరావు, నాయకత్వం మీద నమ్మకంతో జనసేన పార్టీ లోకి రావడం జరిగింది.వీరిని జనసేన కండువా కప్పి జనసేన లోకి శ్రీ నిశ్శంకరావు. శ్రీనివాసరావు, ఆహ్వానించారు .ఈ సందర్భంగా నిశ్శంకరావు. శ్రీనివాసరావు, మాట్లాడుతూ శ్రీ పవన్ కళ్యాణ్ , ఆశాయాలు, సిద్ధాంతాలు నచ్చి మన నియోజకవర్గంలో జనసేన లో చేరిన వారికి ధన్యవాదాలు తెలియజేసారు .రానున్న రోజుల్లో కూడా అన్ని వర్గాల నుండి భారీ గా జనసేన పార్టీ లోకి చేరికలు ఉంటాయని తెలియజేసారు.

# జిల్లా ప్రధాన కార్యదర్శి గా ఎంపిక కాబడిన యు. చంద్ర జిత్తు యాదవుకు ఘన సన్మానం

వినుకొండ మార్చి 28(ప్రజాపాలన ప్రతినిధి):రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం వినుకొండ ఏరియా ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గా ఎంపిక కాబడిన యు. చంద్ర జిత్తు యాదవును, ఏరియా తరుపున ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమమునకు అధ్యక్షత ఏరియా బాధ్యులు యు. ఆంజనేయులు, వహించారు. ఆంజనేయులు, మాట్లాడుతూ




సంఘము యొక్క పటిష్టతకు చంద్ర జిత్తు యాదవ్, ఎంతో సుదీర్ఘంగా కృషి చేశారని సంఘం ఈ ఏరియా ఎంతో బలంగా తయారు కావడానికి మరియు సంఘం ముందుకు వెళ్ళడానికి తన వంతు కృషి చేశారని తెలియజేశారు. ఆయన ఇంకా ఎంతో సంఘంలో ముందుకు పోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వినుకొండ ఎస్. టి. యు. ఏపీ. అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నాగరాజు, వెంకటేశ్వర్లు, మరియు నూజెండ్ల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె. జి. కె. మూర్తి మరియు యు.కె. బాలకృష్ణారావు ,మరియు శావల్యాపురం. బాధ్యులు బి. రాజా రమేష్, ఈపూర్. బాధ్యులు కే .యోగేశ్వరరావు, కే. వెంకటేశ్వర్లు ,మరియు బల్లాపల్లి మండలం బాధ్యులు రాంబాబు, మరియు ఎస్.టి యు. ఏపీ. సీనియర్ నాయకులు సత్తార్, వెంకటరత్నం, శ్రీ రాములు, గోపాల నాయక్, దేవరాయలు, జె. శ్రీనివాస్ రెడ్డి, బాపూజీ, శని సుమంత్, కోటయ్య, సుబ్బారావు ,మొదలగు వారు పాల్గొన్నారు.

# తేదేపాలో చేరిన సిరిపురం వైకాపా నాయకులు

కావలి మార్చి 28 ప్రజాపాలన ప్రతినిధి :కావలి రూరల్ మండలం సిరిపురం గ్రామంలో సోమవారం జరిగిన తెలుగుదేశం పార్టీ గౌరవ సభలో ముఖ్య అతిథిగా



హాజరైన కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి మాలెపాటి సుబ్బానాయుడు అధ్వర్యంలో వైసిపి నుండి గంటా మల్లికార్జున, మల్లెల రత్నంరజు తెలుగుదేశం పార్టీ కండువా వేసుకుని పార్టీలో చేరారు. ఈసందర్భంగా మాలేపాటి మాట్లాడుతూ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని, పార్టీ బలోపేతానికి తనవంతు కృషిచేస్తానని తెలిపారు. పార్టీని విజయపథంలో నడిపిస్తానని తెలిపారు.

# దివంగత మేకపాటి గౌతమ్‌రెడ్డి సంస్మరణ సభలో ఎమ్మెల్యే రామిరెడ్డి



కావలి మార్చి 28 ప్రజాపాలన ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి దివంగత పరిశ్రమల శాఖ మంత్రి దివంగత మేకపాటి గౌతమ్‌రెడ్డి సంస్మరణ సభ నెల్లూరులో సోమవారం జరగగా పాల్గొన్నారు. ఆయనతో పాటు కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి హాజరయ్యారు. కావలి నియోజకవర్గ అభివృద్ధి సమయంలో ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డికి మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి మంచి తోడ్పాటునందించారు. ఆయనతోపాటు కావలి ఏఎంసి ఛైర్మన్ మన్నెమాల సుకుమార్‌రెడ్డి, కావలి చందు, కావలి పట్టణానికి చెందిన పలువురు నాయకులు ఉన్నారు.

# శ్రీ జైష్ట లక్ష్మి సమేత శ్రీ శనీశ్వర స్వామి దేవస్థానమునకు భారీ విరాళాలు




వినుకొండ మార్చి 28(ప్రజాపాలన ప్రతినిధి):దేశంలోనే రెండవదిగా మన రెండు తెలుగు రాష్ట్రాల లోనే మొట్టమొదటి సారిగా ఆగమ శాస్త్ర విధానాలతో మన వినుకొండ పట్టణం నగర శివారులో నరసరావుపేట రోడ్డు నందు శరవేగంగా నిర్మాణమవుతున్న మహిమాన్విత శ్రీ జైష్ట లక్ష్మి సమేత శ్రీ శనీశ్వర స్వామి దేవస్థానమునకు గడిచిన ఏడు రోజులలో భక్తులే దేవస్థానం వరకు స్వయంగా వచ్చి సమర్పించిన విరాళములు. ఒక లక్ష 87 వేల 207 రూపాయలు అని ఆలయ కమిటీ అధ్యక్షులు జానపాటి పరమేశ్వర రావు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ కూకట్పల్లి నివాసం ఉంటున్న కిలాంబి. నరసింహాచార్యులు, ధర్మపత్ని .శ్రీలక్ష్మి రమా పద్మావతి,70 వేల రూపాయలు. వినుకొండ టౌన్ అంకాలమ్మ పేటకు చెందిన కర్రీ ఆంజనేయులు, ధర్మపత్ని వెంకాయమ్మ ,18 వేల నూట పదహారు రూపాయలు. ఒంగోలు టౌన్ పాలుట్ల. సుధాకర్ శర్మ ,ధర్మపత్ని నీలిమ, 250 గ్రాముల వెండి 17 వేల 500 రూపాయలు. వినుకొండ టౌన్ రైలు పేట మూడవ లైన్ కు చెందిన దుంపల. హరి ప్రసాద్, ధర్మపత్ని కోటేశ్వరి,18 వేల 116 రూపాయలు. వినుకొండ మండలం రామలింగాపురం కు చెందిన ధరణికోట. వీరాంజి, ధర్మపత్ని వీర కుమారి,17 వేల నూట పదహారు రూపాయలు. వినుకొండ మండలం విటా మారాజు పల్లి నివాసముంటున్న పగడాల. రామకృష్ణారెడ్డి, ధర్మపత్ని అలివేలమ్మ, 12 వేల నూట పదహారు రూపాయలు. వినుకొండ ప్రాంతం నూజెండ్ల మండలం మృత్యుంజయ పురం కు చెందిన ఇందూరి. చిన్న వెంకటేశ్వర్ రెడ్డి, ధర్మపత్ని మంగమ్మ , 12 వేల 11 రూపాయలు .వినుకొండ టౌన్ తిమ్మాయపాలెం రోడ్డు చౌడమ్మ గుడి వద్దగల పసుపులేటి. నాగేశ్వరరావు, ధర్మపత్ని నారాయణమ్మ, పదకొండు వేల నూట పదహారు రూపాయలు. అయినవోలు గ్రామానికి చెందిన తోక. శ్రీనివాస రావు ,ధర్మపత్ని వెంకటలక్ష్మి,11 వేల 116 రూపాయలు .ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు జానపాటి. పరమేశ్వరరావు, మరియు 35 మంది కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# విజ్ఞాన్స్‌లో వైభవంగా సత్యహరిశ్చంద్ర నాటక ప్రదర్శన

పొన్నూరు మార్చ్28 (ప్రజా పాలన ప్రతినిధి) :చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ విద్యార్థులు సత్యహరిశ్చంద్ర నాటకాన్ని ప్రదర్శించారని వర్సిటీ ఇంచార్జి వైస్ చాన్సలర్ డాక్టర్ కేవీ క్రిష్ణకిషోర్ తెలిపారు.



డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్టూడెంట్ యాక్టివిటీ కౌన్సిల్‌లోని థియేటర్ ఆర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో " వరల్డ్ థియేటర్ ఆర్ట్స్ డే"ను పురస్కరించుకుని సత్యహరిశ్చంద్ర నాటకాన్ని వైభవంగా ప్రదర్శించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విజ్ఞాన్స్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ లావు మాట్లాడుతూ నాటకం సర్వజనీయం, సర్వకాలీనమన్నారు. ప్రాముఖ్యత కలిగిన అతి ప్రాచీన కళల్లో నాటక రంగం కూడా ఒకటన్నారు. ప్రస్తుతమున్న నాటక రంగం కాలక్రమేణా రూపం మార్చుకుంటా విశ్వజనీయమయ్యిందన్నారు. విద్యార్థులు ప్రజలకు నాటర రంగం ప్రాముఖ్యతను తెలియజేయాలన్నారు. నాటకాలు ప్రదర్శించడం ద్వారా విద్యార్థులు మానసిక ఉల్లాసాన్ని పొందవచ్చునన్నారు. అనంతరం నాటక ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులకు చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య ప్రశంసా పత్రాలను అందజేసారు.

## "మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ? ప్రశ్న మాది - లక్ష మీది

నేటికీ సమాజంలో గౌతమ బుద్ధ , జ్యోతిరావు పూలే, డాక్టర్ అంబేద్కర్, బాబు జగజీవన్ రామ్, బీ పీ మండల్ , షేక్ ఫాతిమా, సురవరం ప్రతాపరెడ్డి , త్రిపురనేని రామస్వామి చౌదరి , రఘుపతి వెంకటరత్నం నాయుడు మొదలగువారు అంటే ఎవరో అని తెలియని వాళ్ళు ఉన్నారు. ఈ మధ్య కాలంలో కొందరు రాజకీయ నాయకులు బహుజన మహనీయుల చిత్రపటాలను చూసి ఎవరు వీళ్ళు అని ప్రశ్నించిన సందర్భాలు నెలకొన్నాయి.

మన బహుజన సామాజిక స్ఫూర్తిదాతల చరిత్ర, ఉద్యమ స్ఫూర్తి మరుగున పడిపోవడంవల్ల భావితరాలకు స్ఫూర్తి మరియు దేశాభివృద్ధిలో పురోగతి ఉండదు. అందువల్ల అన్ని కులాలలోని మహానుభావుల చరిత్రను ప్రపంచానికి తెలియచెప్పాలనే ఉద్దేశంతో పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో మాస్టర్ కీ టీవీ (అంబేడ్కర్ టీవీ) ఛానల్ లో

"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?"
ప్రశ్న మాది - లక్ష మీది

అనే ఒక సరికొత్త ప్రోగ్రాం ను ప్రారంభించబోతున్నాం.
ఈ కార్యక్రమానికి నాంది పలుకుతూ స్పాన్సర్ చేసిన వారి వివరములు :

| | |
|---|---|
| 1. డాక్టర్ కె వరప్రసాద్, రిటైర్డ్ ప్రిన్సిపల్, స్నేహ క్లబ్ గవర్నర్,బాపట్ల, | Rs 1,000/- |
| 2. మండే ప్రభాకర్ రావు, జడ్పీ స్కూల్ అసిస్టెంట్, బాపట్ల, | Rs 1,000/- |
| 3. గోగులముడి మరియన్న, హైదరాబాద్ | Rs 1,000/- |
| 4. జి రవి, మౌలాలి, హైదరాబాద్ | Rs 2,000/- |
| 5. దుద్దిళ్ల శ్రీధర్ బాబు, మంథని నియోజక వర్గ శాసనసభ్యులు మరియు మాజీ మంత్రి (తండ్రి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ స్పీకర్ కీర్తిశేషులు శ్రీపాద రావు జ్ఞాపకార్థం) | Rs 50,000/- |
| 6. గూడూరు సీతామహాలక్ష్మి , PARS ఏపీ స్టేట్ ఇంచార్జ్ &CWC మెంబర్ అఖిల భారత అవయవ శరీర దాతల సంఘం వ్యవస్థపకురాలు, SPECT చైర్మన్. | Rs 1,00,000/- |

స్పాన్సర్ చేసిన వారికి ధన్యవాదములు

ఈ ప్రోగ్రాంకు స్పాన్సర్ చేయదలిచిన వారు ఈ క్రింది నెంబర్‌ను సంప్రదించగలరు

మా అకౌంట్ వివరాలు :

Cell No. 9154958315

మీరు Sponsorship amount ను Jai B Bhoomi News Channel Limited - A/c. No: 38072051879 , IFSC : SBIN0005893, State Bank of India,Bazarghat Branch,Hyderabad
అకౌంట్ కు పంపించిన కౌంటర్ ఫైల్ తో పాటు మీ వివరాలు పోస్ట్ ద్వారా లేక masterkeytv234@gmail.com ఈ మెయిల్ కు పంపించగలరు.


# దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె లో భాగంగా మండల కేంద్రం ఎటపాక నందు సీఐటీయూ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

ఎటపాక(ప్రజాపాలన ప్రతినిధి): కార్మిక సంఘాల పిలుపు మేరకు నలభై ఎనిమిది గంటల దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా తూర్పుగోదావరి జిల్లా, ఎటపాక మండలం నందు సీఐటీయూ నాయకుల ఆధ్వర్యంలో కార్మికులు కర్షకులు వైటీసీ కార్యాలయం నుంచి భారీ ర్యాలీ తో తహసీల్దార్ కార్యాలయం చేరుకొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలను వ్యతిరేకిస్తూ నినాదాలతో వారి నిరసన తెలియజేసారు.

అనంతరం తహసీల్దార్ గారికి వినతి పత్రం అందజేయటం జరిగింది . ఈ కార్యక్రమం లో సీఐటీయూ మండల కార్యదర్శి దేగల మాధవరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ బిజెపి విధానాలను




వ్యతిరేకిస్తూ అఖిల భారత కార్మిక సంఘాలు తలపెట్టిన సార్వత్రిక సమ్మెలో లక్షలాది మంది కార్మికులు ఉద్యోగులు కర్షకులు వారి హక్కులను కాపాడుకునే దానికోసం సమ్మెలో పాలుపంచుకున్నారన్నారు, స్కీమ్ వర్కర్ల కి ఉద్యోగ భద్రత కల్పించాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, కనీస వేతనం ఇరవై ఆరు వేలు అమలుచేయాలని, ప్రైవేటీకరణను వ్యతిరేకించాలి మరియు నిత్యావసర సరుకుల ధరలు తగ్గించాలని, రైత్తంగానికి కేంద్ర ప్రభుత్వం మోడీ ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని ఈ సమ్మె ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు,ఎల్ఐసి, బ్యాంకింగ్, పోస్టల్, రైల్వే, స్టీల్ ఫ్యాక్టరీ తదితర ప్రభుత్వరంగ సంస్థలను పెట్టుబడిదారులకు అమ్మటానికి బీజేపీ ప్రభుత్వం చేస్తున్న వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ప్రజలంతా ఒక్కటై పోరాటం చేయాలన్నారు, అలాగే సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులకు ప్రమాద బీమా సౌకర్యాన్ని ఆటోరంగ కార్మికులకు వెల్ఫేర్ బోర్డులు ఏర్పాటుచేసి వారికి పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ నాయకులు మర్లపాటి నాగేశ్వరరావు, సీఐటీయూ నాయకులు గంపల హరినాధ్, తోట శ్రీను,సీఐటీయూ అనుబంధ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్, ఆశా వర్కర్లు, మధ్యాహ్న భోజన కార్మికులు, పెయింటర్స్ యూనియన్, గ్రామ దీపికలు, తపాలా శాఖ ఉద్యోగులు, వి ఆర్ ఏ లు, భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

ప్రజాపాలన

సంపాదకీయం


మంగళవారం 29, మార్చి 2022

## బెంగాల్‌పై నెత్తుటి మరక

పశ్చిమబెంగాల్‌లో మరోసారి రక్త చరిత్ర పునరావృతమైంది. ఈనెల 21 రాత్రి అక్కడి బీర్‌భూమ్ జిల్లాలోని రామ్‌పూర్‌హట్‌లో సాయుధులైన వందమంది దుండగులు చెలరేగి, ఇళ్లకు నిప్పంటించి ఎనిమిది నిండు ప్రాణాలు బలిగొన్నారు. మృతుల్లో ఆరుగురు మహిళలు, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ప్రాణాలతో ఉన్నవారు బతుకు జీవుడా అనుకుంటూ ఆ గ్రామం వదిలిపోయారు. దారుణాతి దారుణ హింస పశ్చిమ బెంగాల్‌కు కొత్తగాదు. ఎవరు అధికారంలో ఉన్నా ఇది తప్పడం లేదు. అక్కడ పార్టీల్లో ఏర్పడే అంతర్గత కలహాలు, పార్టీల మధ్య రాజుకునే ఆధిపత్య సమరాలు తరచూ హింసకు దారితీస్తున్నాయి. ఉద్రిక్తతలు చెలరేగుతున్నాయి. నాటు బాంబుల వాడకం రివాజైంది. ముఖ్యంగా బీర్‌భూమ్ జిల్లా అందుకు పెట్టింది పేరు. గ్రామంపై దుండగులు విరుచుకుపడ్డారన్న భయాందోళనలతో ఇళ్లలో తలదాచుకున్నవారిని బయటకు లాగి గొడ్డళ్లతో తీవ్రంగా గాయపరిచి, ఆ తర్వాత వారిని లోపలికి నెట్టి, ఆ ఇళ్లకు నిప్పంటించారని వస్తున్న కథనాలు వింటే ఒళ్లు గగుర్పొడు స్తుంది. అసలు అక్కడ అధికార యంత్రాంగం సక్రమంగా పనిచేస్తోందా... శాంతిభద్రతల పరిరక్షణ తన ప్రాథమిక కర్తవ్యమన్న సంగతి దానికి గుర్తుందా అన్న సంశయం కలుగుతుంది. హెూంశాఖ బాధ్యతలు కూడా చూస్తున్న తృణమూల్ అధినేత, ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆ గ్రామానికి వెళ్లారు. బాధిత కుటుంబాలతో మాట్లాడాక ఆమె ఆదేశించడంతో స్థానిక తృణమూల్ నాయకుడు అనారుల్ హుస్సేన్‌ను అదుపులోనికి తీసుకున్నారు. మారణకాండ సంగతి తెలిసినా పోలీసులకు సమాచారం ఇవ్వలేదన్న కారణంతో ప్రస్తుతానికి అతన్ని అదుపులోనికి తీసుకున్నారు. దీనికి సూత్ర ధారి కూడా అతగాడేనా అన్నది ముమ్ముందు తేలాల్సి ఉంది. కొన్ని సంవత్సరాల క్రితం తాపీ పనిచేసుకుని బతుకీడ్చిన హుస్సేన్ ఇప్పుడు ఖరీదైన మోటార్ బైక్‌లు, కార్లు, ఐఫోన్‌లతో... కళ్లు చెదిరే రెండంతస్తుల భవంతితో దర్జాగా ఉన్నాడంటే ఆ ప్రాంతంలో ఇన్నాళ్లుగా ఏం జరుగుతున్నదో ఊహించడం కష్టమేమీ కాదు. తృణమూల్ అంతర్గత కలహాల పర్యవసానంగా అంతకుముందు రోజు ఒక నాయకుడు హత్యకు గురికాగా, అందుకు ప్రతీకారంగా ఈ మారణకాండ జరిగింది. హత్య సంగతి తెలిసినా ప్రతీకార దాడులు జరిగే అవకాశం ఉన్నదన్న ఆలోచన పోలీసులకు కలగలేదు. పైగా రాత్రి 9.35కు ఈ రాక్షసకాండ సంగతి తెలిస్తే పది గంటల ప్రాంతంలోగానీ పోలీసులు అక్కడికి చేరుకోలేదు. పోలీస్ స్టేషన్ అక్కడికి కేవలం కిలోమీటర్ దూరంలో ఉంది. అంతేకాదు... స్వయంగా మమతా బెనర్జీ ఆదేశించేవరకూ ప్రధాన సూత్రధారిగా అనుమానిస్తున్న వ్యక్తిని అదుపులోనికి తీసుకోలేదంటే వారి నిర్వాకమేమిటో అర్థమవుతుంది. జనరంజక విధానాలతో, మెరుగైన హామీలతో ప్రజల మనసులు గెల్చుకుని అధికారంలోకి రావాలని విపక్షాలు ఆలోచించడం లేదు. ప్రజానుకూల విధానాలు, సంక్షేమ, అభివృద్ధి పథకాలతో మాత్రమే తిరిగి గద్దెనెక్కడం సాధ్యమవుతుందని పాలకులు ఆలోచించడం లేదు. నయానో భయానో ప్రజల్ని గుప్పెట్లో పెట్టుకునే స్థానిక పెత్తందార్ల అండతో గెలుపు శాశ్వతం చేసుకోవచ్చు నని భావించే ధోరణులు పుట్టుకొస్తున్నాయి. పశ్చిమ బెంగాల్‌లో అదే సమస్య. ఇంతక్రితం పాలించినవారితో విసుగెత్తి తృణమూల్‌ను గెలిపిస్తే గొర్రెలు తినేవాడు పోయి బర్రెలు మింగేవాడు వచ్చిన తీరుగా అక్కడ పల్లెల్లో కొత్త పెత్తందార్ల హవా మొదలైంది. తమకెదురు తిరిగినవారిని నక్సలైట్ల పేరుమీదనో, మరే ఇతర పార్టీ పేరుమీదనో కేసుల్లో ఇరికించడం సర్వసాధారణంగా మారింది. స్థానికంగా దొరికే వనరులను దోచుకుంటున్న క్రమంలో పంపకాల్లో తేడా రావడం వల్లనో, ఆ దోపిడీని ప్రశ్నించడం వల్లనో కక్షలు బయల్దేరుతున్నాయి. అధికారంలో ఉన్నవారికి ఆగ్రహం కలుగుతుందన్న కారణంతో పోలీసులు చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నారు. గతంలో లెఫ్ట్ ఫ్రంట్ అధికారంలో ఉన్నప్పుడు సరిగ్గా ఇదే తరహాలో ఆధిపత్య పోరు నడిచేది. అది తరచూ హింసాకాండకు దారితీసేది. దీన్నంతటినీ సమూలంగా మారుస్తానని, పల్లెసీమలు ప్రశాంతంగా మనుగడ సాగించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చి మమత అధికారంలోకి వచ్చారు. కానీ జరిగింది వేరు. పల్లెటూళ్లలో గూండాల ప్రాబల్యం పెరిగింది. సాధారణ పౌరుల బతుకులు పెనం మీంచి పొయ్యిలో పడిన తీరుగా మారాయి. ఇప్పుడంతా అయ్యాక ఈ విషాద ఘటనకు కారకులని భావిస్తున్నవారిని పోలీసులు అరెస్టు చేస్తున్నారు. చట్టవిరుద్ధంగా ఉన్న ఆయుధాలను పదిరోజుల్లోగా స్వాధీనం చేసుకోవాలన్న ప్రభుత్వ ఆదేశాలతో అన్నిచోట్లా గాలింపు మొదలైంది. గ్రామం విడిచి వెళ్లిపోయినవారు వెనక్కొస్తున్నారు. ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని విచారించిన కలకత్తా హైకోర్టు సీబీఐ దర్యాప్తునకు ఆదేశించింది. ఇప్పటికే రాష్ట్రం నియమించిన ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్) అన్ని వివరాలనూ సీబీఐకి అప్పగించాలని హైకోర్టు స్పష్టం చేసింది. కానీ అంతటితో ఆగకూడదు. ప్రభుత్వం చొరవ తీసుకుని ఈ దారుణ విషాద ఘటన మరెక్కడా పునరావృతం కాకుండా పకడ్బందీ చర్యలకు ఉపక్రమించాలి. మారుమూల ప్రాంతాలవరకూ విస్తరించి ఉండే పోలీసు, నిఘా వ్యవస్థల మొద్దు నిద్రను వదిలిం చేలా సమూల ప్రక్షాళన చేయాలి. హింసకు పాల్పడేవారికి రాజకీయ ప్రాపకం లభించబోదన్న సందేశం వెళ్లాలి. ఇలాంటి ఉదంతాలు తన పాలనకు మచ్చ తీసుకురావడమే కాదు... అంతర్జాతీయంగా మన దేశానికి అప్రదిష్ట తెస్తాయని మమత గుర్తించాలి.

# కార్మికలోకం రుణం తీర్చుకున్నారు!

ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని కళ్లారా చూడాలని రాష్ట్రంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్మికలోకం పరితపించింది. ఆయన పాదయాత్రలో అడుగడుగునా కార్మికుల అడుగు జాడలు ప్రస్ఫుటంగా కనిపించాయి. ప్రతిచోటా కార్మికులు వారి సమస్యలతో కూడిన వినతి పత్రాలతో ఆయనను కలిశారు. వారి వారి సమస్యలను ఓపికతో విన్న జగన్‌మోహన్ రెడ్డి అక్కడే వారికి హామీలు ఇచ్చారు. ఆయన అధికారంలోకి రావడానికి... కార్మికవర్గం పడిన శ్రమ, తాపత్రయం కూడా కారణాలే. వైఎస్సార్ కాంగ్రెస్ ట్రేడ్ యూనియన్ ఆవిర్భవించి సరిగ్గా నేటికి 11 ఏళ్లు. ఈ సందర్భంగా కార్మికులకు వైసీపీ ప్రభుత్వం చేసిన మేలును తలుచుకోవడం అవసరం. తాడిత, పీడిత ప్రజలు, కార్మికుల ఆకాంక్షలకు అనుగుణంగానే 2019 మే 30న అందరి ఆశీస్సులతో జగన్ మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 80 రకాల కార్మిక యూనియన్లకు చెందిన ప్రతి ఒక్కరూ జగన్ విజయంలో ప్రధాన భూమిక పోషించినవారే. అందుకే అధికారంలోకి వచ్చిన మరు క్షణం నుండే పాదయాత్రలో తనకు వచ్చిన వినతుల గురించి ఆలోచించడం మొదలు పెట్టారు జగన్. ముఖ్య మంత్రిగా తొలి సంతకం అవ్వా-తాతలకు పింఛన్ పెంపు ఫైల్‌పై చేశారు. తర్వాత ఆశా వర్కర్లకు రూ. 3 వేల నుండి ఏకంగా రూ. 10 వేలకు వేతనాన్ని పెంచారు. ఒకేసారి వేతనాన్ని 300 శాతం పెంచిన ఘనత సీఎం జగన్‌కే దక్కింది. అదేక్రమంలో డ్వాక్రా సంఘాల్లో పనిచేసే యానిమేటర్లు, బుక్ కీపర్లకు రూ. 10 వేల వంతున గౌరవ వేతనం అందించే కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేశారు. అర్హత, సీనియార్టీ ప్రకారం కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణకు




అడుగులు వేశారు. ఈ క్రమంలోనే మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న కార్మికుల కష్టాన్ని గుర్తుకు తెచ్చుకున్నారు. అందుకే పారిశుద్ధ్య కార్మికులకు రూ. 18 వేల వంతున వేతనం ఇవ్వాలని ఆదేశాలు జారీచేశారు. ఇక అంగన్ వాడీ కార్యకర్తలకు రూ. 11,500, ఆయాలకు రూ. 7 వేల వంతున వేతనాల పెంపు చేశారు. గిరిజన సంక్షేమ శాఖలోని కమ్యూనిటీ హెల్త్ వర్కర్లకు రూ. 400 నుండి రూ. 4 వేలకు వేతనాన్ని పెంచారు. వారితోపాటే హెూం గార్డులకు కూడా వేతనాలు పెంచి బడుగు జీవుల జీవితాల్లో దీపావళి కాంతులు నింపారు.

**పథకాలన్నీ కార్మిక నేస్తాలే!**

వైసీపీ ప్రభుత్వం చేపట్టిన జగనన్న చేదోడు, వైఎస్సార్ మత్స్యకార భరోసా, వైఎస్సార్ లా నేస్తం, వైఎస్సార్ నేతన్న నేస్తం, వైఎస్సార్ వాహన మిత్ర, జగనన్న తోడు, వైఎస్సార్ భీమా, వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ చేయూత పథకాలు నిరుపేదల ఇళ్లల్లో సంక్షేమ సంక్రాంతిని నింపాయి. నగదు బదిలీ ద్వారా 24 రకాల పథకాల పేరిట లబ్ధిదారులకు రూ. 84,402.68 కోట్లు ఇచ్చారు. అలాగే నగదు బదిలీతో సంబంధం లేకుండా మరో 5 రకాల పథకాల ద్వారా 1,52,69,364 మంది లబ్ధిదారులకు రూ. 15,714.58 కోట్ల మేర లాభం కలిగించారు. మొత్తంగా చూస్తే రాష్ట్రంలో రూ. 1,00,117.26 కోట్లమేర ప్రజలకు లబ్ధి చేకూరింది. ఇందులో అసంఘటిత, సంఘటిత రంగాల్లో ఉన్న కార్మిక వర్గమే ఎక్కువ ప్రయోజనం పొందిందని వేరే చెప్పనవసరం లేదు. గ్రామ సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చి, ప్రతి 50 మంది ఇళ్లకు ఒక వాలంటీర్‌ను ఏర్పాటు చేసి, ప్రభుత్వ పథకాలను వారి ఇళ్ల ముందుకే తీసుకెళ్లారు సీఎం జగన్. అప్పటివరకూ వివిధ రంగాల్లో చిన్నా చితకా వేతనాలకు కార్మికులుగా పనిచేస్తున్న యువతీ యువకులు ప్రభుత్వో ద్యోగులుగా, ప్రతినిధులుగా మారారు.

**విద్య, వైద్యాలను దరిచేర్చి...**

పేదలకు విద్య, వైద్యం అందకపోవడం వల్ల వారి అభివృద్ధి సాధ్యం కావటంలేదని గ్రహించి... ఆయా రంగాల్లో 'నాడు-నేడు' అనే కార్యక్రమాన్ని తీసుకొచ్చి కార్పొరేట్ తరహా సేవలను నిరుపేదల ముంగిటకు తీసుకొచ్చారు. ఇది ఆశించినదానికంటే మంచి ఫలితాల నిచ్చింది. అదేక్రమంలో ఆరోగ్య శ్రీ సేవల పరిధిని పెంచి నిరుపేదలైన కార్మికుల ఆరోగ్యానికి భరోసా కల్పించారు. అచ్చంగా కార్మికలోకాన్ని దృష్టిలో ఉంచుకుని కార్మిక బీమా, కార్మికులకు గుర్తింపు కార్డుల అందజేత వంటి అనేకానేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఇంటిలో మహిళలు ఆర్థికంగా బలపడితేనే ఆ కుటుంబం ఆర్థికంగా, సామాజికంగా వృద్ధిలోకి వస్తుందని బలంగా నమ్మిన సీఎం జగన్ మహిళల పేరుతోనే సంక్షేమ పథకాల అమలుకు శ్రీకారం చుట్టారు. ఇందువల్ల కార్మిక మహిళలే ఎక్కువగా ఫలితం పొందుతున్నారు. ఇక ఎవ్వరూ ఊహించని విధంగా ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి లక్షలాది మంది ఆర్టీసీ కార్మికుల జీవితాలకు భరోసా కల్పించారు.

**అమరావతిలోనూ...**

మరీ ముఖ్యంగా అమరావతి ప్రాంతాన్ని రాజధానిగా మార్చిన చంద్రబాబు... ఆ మహానగరంలో నిర్మించ తలపెట్టిన నవ నగరాల్లో ఏ నగరంలో కూడా కార్మికులు ఉండకూడదనీ, అలా ఉంటే సామాజిక సమతౌల్యం లోపి స్తుందనే పక్షపాత ధోరణిని ప్రదర్శించారు. కార్మిక వర్గాలు దీన్ని తీవ్రంగా ప్రతిఘటించాయి. పాదయాత్రలో ఉన్న జగన్‌కు నివేదించాయి. దానికి తీవ్రంగా స్పందించిన జగన్ అధికారంలోకి రాగానే ఆ అసమానతలను రూపు మాపి, అక్కడే కార్మిక వర్గానికి కూడా స్థానం కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఆ హామీని కూడా ఆయన నిలబెట్టు కున్నారు. ఇలా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేయడానికి కార్మికులు చేసిన శ్రమ ఊరకే పోలేదు. ఆయన అధికారంలోకి రాగానే కార్మికుల రుణం తీర్చుకున్నారు.

# ఆ ఒప్పందం సఫలం కావాలంటే...

ఆరోగ్యరంగంలో నెలకొన్న అసమానతల పునాదిపైనే మహమ్మారి ప్రాణం పోసుకుని ప్రపంచంపై విరుచుకుపడింది. రికార్డు సమయంలో వ్యాక్సిన్‌లను అభివృద్ధి చేయగలిగినప్పటికీ వ్యాక్సినేషన్ తీసుకున్న ప్రజల సంఖ్య అనేక పేద దేశాల్లో ఇప్పటికీ తక్కువే. న్యాయమైన పంపిణీ, చౌకగా లభ్యం కావడం, పరీక్షలకు అందుబాటులో ఉండటం వంటివి ఇప్పటికీ సవాలుగానే ఉంటున్నాయి. ఈ పరిస్థితుల్లో సరికొత్త అంతర్జాతీయ ఆరోగ్య ఒడంబడిక ఫలితాలు తీసుకువస్తుందని ఆశించడంలో ఔచిత్యం లేదనిపిస్తుంది. సమన్యాయం, అందరికీ అందుబాటులో ఉంచడం అనేవి ఆరోగ్యానికి సంబంధించిన కీలక సూత్రాలుగా గుర్తించనంతవరకూ మహమ్మారిపై ఒప్పందం కూడా అంతర్జాతీయ వాతావరణ మార్పు ఒడంబడికలాగే నిష్ఫలమవుతుంది. కోవిడ్-19 మహమ్మారి భారత్‌లో తగ్గు ముఖం పడుతోంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం 2022 మార్చి 22 నాటికి ప్రపంచవ్యాప్తంగా 46 కోట్ల 80 లక్షల కేసులు నమోదు కాగా, 60 లక్షల మంది మరణాల బారిన పడ్డారని సమాచారం. అనేక దేశాల్లో వ్యాక్సినేషన్ ప్రక్రియ స్థిరంగా పెరుగుతూ వచ్చింది. ఆఫ్రికాలోనూ, మరికొన్ని నిరుపేద దేశాల్లోనూ వ్యాక్సిన్లు వేయడం ఇప్పటికీ స్వల్పంగానే ఉంది. గత రెండేళ్లుగా మహమ్మారి ప్రపంచాన్ని కనీవినీ ఎరుగని స్థాయిలో అతలాకుతలం చేయడమే కాకుండా, దేశాల ఆర్థిక వ్యవస్థలను చిన్నాభిన్నం చేసింది. దీంతో అంతర్జాతీయ సంస్థలు భవిష్యత్ మహమ్మారులతో వ్యవహ రించడం ఎలాగని చర్చించుకుంటున్నాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ నేతృత్వంలో ఒక అంతర్జాతీయ ఒప్పందం కుదుర్చుకోవాలనే ప్రతి పాదన కూడా వీటిలో ఒకటి. రెండేళ్లలో పూర్తవుతుందని భావిస్తున్న ఈ ప్రయత్నపు విజయం పలు కారణాలపై ఆధారపడి ఉంటుంది. మానవ ఆరోగ్యం ప్రధాన సూత్రంగా లేకపోతే ఈ ఒప్పందానికి కూడా వాతావరణ మార్పు ఒప్పందానికి పట్టిన గతే పడుతుంది. మహమ్మారి ప్రారంభమైనప్పటి నుంచి కోవిడ్-19ని ఎదుర్కోవడా నికి దేశాల మధ్య సహకారం చాలా అవసరమని స్పష్టమైంది. ఒక సాంకేతిక, శాస్త్ర సంబంధిత ఏజెన్సీ అయిన ప్రపంచ ఆరోగ్యసంస్థ ఈ సవాలును ఎదుర్కోవడానికి అవసరమైన వివిధ ప్రజారోగ్య, బయో మెడికల్ కొలమానాలపై మార్గదర్శకత్వాన్ని అందించింది. ఇది ప్రపంచ వ్యాప్తంగా మహమ్మారికి చెందిన డేటాను నిర్దిష్టంగా పదిలపర్చే స్థలంలాగా పాత్ర పోషించింది. వైరస్ కట్టడిపై ఈ సంస్థ ఇచ్చే పిలుపును జాతీయ ప్రభుత్వాలే స్వీకరించి ఆచరణలో పెట్టాయి. మాస్కు ధరించడం, లాక్‌డౌన్లు, ప్రయాణాలపై ఆంక్షలు వంటి వాటిని ఏజెన్సీ అందించిన సాంకేతిక సలహాను బట్టి, స్థానిక పరి స్థితిని బట్టి ఆయా దేశాలు పాటిస్తూ వచ్చాయి. అయితే చైనాలో వైరస్ మూలం గురించిన తనిఖీల విషయంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ తీవ్ర ఆరోపణలకు గురైంది. ప్రత్యేకించి చైనా పట్ల ప్రపంచ ఆరోగ్య సంస్థ చాలా మృదు వైఖరి అవలంబించిందని కొన్ని పాలనా యంత్రాంగాలు విమర్శించాయి. మరోవైపున, దేశాలు స్వతంత్రంగా వైరస్ రూపాలపై పరిశోధన చేయడంతో ప్రపంచ ఆరోగ్య సంస్థ తన అధికారాలు కుదించుకుపోతున్నట్లు భావించింది. వ్యాధి లేక వైరస్ సంబంధిత సమాచారం, డేటా కోసం సభ్య దేశాలపై ఆధారపడాల్సి ఉండటమే ప్రపంచ ఆరోగ్య సంస్థకు అతిపెద్ద అవరోధంగా ఉంటోంది. 2002-2003 సంవత్సరాల్లో సార్స్ వైరస్ ప్రపంచంపై విరుచుకుపడిన నేపథ్యంలో 2005లో అంతర్జాతీయ ఆరోగ్య క్రమ బద్ధీకరణ (ఐహెచ్‌ఆర్) చట్టాన్ని తీసుకొచ్చారు. సార్స్ వైరస్ ఉనికికి సంబంధించిన సమాచారాన్ని చైనా నెలల తరబడి వెల్లడించకుండా తొక్కిపెట్టడంతో చాలా దేశాలకు అది విస్తరించింది. ప్రజారోగ్యానికి సంబంధించిన ఘటనలు దేశాల సరిహద్దులు దాటి సంభవించి నప్పుడు ప్రపంచ దేశాలు పాటించాల్సిన విధులు, బాధ్యతలకు సంబంధించి కొన్ని నియమాలను ఐహెచ్‌ఆర్ నెలకొల్పింది. 2020 జనవరి 30న ఐహెచ్‌ఆర్ ఎమర్జెన్సీ కమిటీ నిర్వహించిన సమావేశం లోనే, కోవిడ్-19ని అంతర్జాతీయంగా కలవరపెట్టే ప్రజారోగ్య అత్యవ సర పరిస్థితిగా సిఫార్సు చేశారు. అయితే ఐహెచ్‌ఆర్ బలహీనమైన చట్రంతో కూడుకుని ఉందనీ, పర్యవేక్షణ, నిఘా వంటి అంశాల్లో దాని అమలు లోపభూయిష్ఠంగా ఉందనీ అనుభవాలు తెలియజేస్తున్నాయి. మహమ్మారి వెలుగులో 2020 మే నెలలో ఐహెచ్‌ఆర్ వ్యవస్థ పనితీరు, దాని అమలు గురించి సమీక్షించాల్సిందిగా ప్రపంచ ఆరోగ్య సభ (వరల్డ్ హెల్త్ అసెంబ్లీ)... ప్రపంచ ఆరోగ్య సంస్థను కోరింది. 2021 డిసెంబర్‌లో మహమ్మారి సన్నాహక చర్యలపై సరికొత్త అంతర్జాతీయ ఒడంబడికపై చేసిన కృషిని ఆరోగ్య సభ ఆమోదించింది. ప్రతిపాదిత ఒడంబడికపై చర్చలు ఇప్పుడే ప్రారంభమయ్యాయి. తొలి ప్రశ్న ఏమిటంటే, ఈ ఒడంబడిక తీసుకునే రూపం చట్టానికి కట్టుబడి ఉండే ఉపకరణంగా ఉండాలా లేదా మరొకలా ఉండాలా అనేదే! ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆరోగ్య సమస్యలపై విధివిధానాలను రూపొందించే అధికారాలను ఆరోగ్య అసెంబ్లీకి కట్టబెట్టింది. ఇంత వరకు దీనికి సంబంధించిన ఏకైక ఉదాహరణ ఏమిటంటే, 2005లో అమలులోకి వచ్చిన పొగాకు నియంత్రణపై ముసాయిదా కన్వెన్షన్ మాత్రమే. ఈ కన్వెన్షన్ కింద పొగాకు ఉత్పత్తులలో అక్రమ వాణిజ్యాన్ని తొలగించే ప్రొటోకాల్‌ని అమలులోకి తెచ్చారు. కొన్ని దేశాలు మహమ్మారిపై ఒడంబడిక విషయంలోనూ ఇలాంటి వైఖరినే పాటించాలని సూచించాయి. దీనికింద ఆరోగ్య అత్యవసర పరిస్థితులు, నిర్దిష్ట విధివిధానాలతో కూడిన చట్రం ఉండాలని ఇవి కోరాయి. ఉదాహరణకు, జంతువుల నుంచి మను షులకు వ్యాపించే వ్యాధుల విస్తరణను నిరోధించేందుకు అడవి జంతువుల వ్యాపారంపై నిషేధం విధించే ప్రొటోకాల్ గురించి యూరోపియన్ యూనియన్ మాట్లాడుతోంది. కొత్త, ఆవిర్భవిస్తున్న వైరస్‌లపై జీనోమ్ సీక్వెన్సింగ్ డేటాను తప్పనిసరిగా అన్ని దేశాలూ పరస్పరం పంచుకోవాలనే డిమాండ్లు కూడా రంగంమీదికి వచ్చాయి. అయితే ఈ కొత్త విధానం లేదా ఒడంబడిక ఐహెచ్‌ఆర్‌ని తోసి రాజంటుందా లేదా దానికి అనుబంధ పాత్రను పోషిస్తుందా అనేది స్పష్టం కావడం లేదు. ఈ అన్ని ఘర్షణాత్మకమైన అంశాలపై సంప్ర దింపుల కమిటీ ఒక అవగాహనకు రావాల్సి ఉంది. ప్రపంచ ఆరోగ్యానికి సంబంధించి కొత్త నిబంధనలను అభివృద్ధి చేసే ప్రక్రియ ప్రారంభమైనప్పటికీ, ఇంతవరకు మనకు ఎదురైన అతి పెద్ద గుణపాఠాలను విస్మరించకూడదు. ఆరోగ్యరంగంలో నెలకొన్న అసమానతల పునాదిపైనే మహమ్మారి ప్రాణం పోసుకుని ప్రపం చంపై విరుచుకుపడింది. రికార్డు సమయంలో వ్యాక్సిన్‌లను అభివృద్ధి చేయగలిగినప్పటికీ వ్యాక్సినేషన్ తీసుకున్న ప్రజల సంఖ్య అనేక పేద దేశాల్లో ఇప్పటికీ తక్కువ స్థాయిలోనే ఉండిపోయింది. సంపన్న దేశాల్లోని ప్రజలు ఇప్పటికే బూస్టర్ డోసులు కూడా వేసుకున్నారు. మరోవైపున ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశించిన వ్యాక్సిన్ పూల్ పేదప్రజలకు వ్యాక్సిన్లను అందించడంలో విఫలమైంది. న్యాయమైన పంపిణీ, చౌకగా లభ్యం కావడం, పరీక్షలు అందుబాటులో ఉండటం వంటివి ఇప్పటికీ సవాలుగానే ఉంటున్నాయి. భౌగోళిక-రాజకీయ వ్యూహాల పరంగా కఠినమైన స్థానాల నుంచి ప్రపంచ దేశాలు పక్కకు తొలిగేలా మహమ్మారి మార్పు తీసుకు రాలేక పోయింది. వాణిజ్య ఒప్పందాలలోనూ ఈ పరిస్థితే కొనసాగుతోంది. మేధా సంపత్తికి చెందిన అవరోధాలన్నీ చెక్కుచెదర కుండా అలాగే ఉంటున్నాయి. అదే సమయంలో ప్రపంచ ఆరోగ్య సంస్థను పక్కనబెట్టి గ్లోబల్ హెల్త్ సెక్యూరిటీ ఎజెండా వంటి ప్రైవేట్ చర్యలను ప్రోత్సహించడానికి ప్రయత్నాలు కూడా జరిగాయి. ఆరోగ్యపరమైన అత్యవసర పరిస్థితులను ఎదుర్కోవడానికి అమెరికా ఇలాంటి వాటిని ప్రోత్సహించింది. ఈ నేపథ్యంలో అందరికీ వర్తించే బహుపాక్షికత అనే గొప్ప భావనపై దాడి చేస్తూ వచ్చారు. ఈ పరిస్థితుల్లో సరికొత్త అంతర్జాతీయ ఆరోగ్య ఒడంబడిక ఫలితాలు తీసుకు వస్తుందని ఆశించడంలో ఔచిత్యం లేదనిపిస్తుంది. దశాబ్దాలుగా వాతావరణ మార్పుపై ఒప్పందం కోసం ప్రపంచం చర్చిస్తూనే ఉంది. కర్బన ఉద్గారాలకు సంబంధించిన సూత్రాలను సంపన్న దేశాలు నిరంతరం వ్యతిరేకిస్తూ, ఉమ్మడి బాధ్యతలు చేపట్ట డానికి నిరాకరిస్తున్నాయి. పేద దేశాలకు టెక్నాలజీ బదలాయింపు, ఆర్థిక వనరుల పంపిణీపై చేసిన వాగ్దానాలు ఇప్పటికే కాగితాల మీదే ఉండిపోయాయి.

# కోలాహలంగా మేడపాటి షర్మిలారెడ్డి పుట్టినరోజు వేడుకలు





రాజమహేంద్రవరం సిటీ,ప్రజా పాలన ప్రతినిధి: రుడా ఛైర్ పర్సన్ మేడపాటి షర్మిళ రెడ్డి పుట్టినరోజు వేడుకలు నగరంలో కోలాహలంగా జరిగాయి. ఆదివారం అర్ధరాత్రి నుంచే ఎం.ఎస్.ఆర్ ఫాలోవర్స్ షర్మిళ రెడ్డి పుట్టిన రోజు వేడుకలను కోలాహలంగా ప్రారంభించారు. కాగా సోమవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఎమ్మెస్సార్ ఫాలోవర్స్, వివిధ విభాగాల చైర్మన్లు, అ వార్డులు ఇన్చార్జుల ఆధ్వర్యంలో జరిగిన పలు సేవా కార్యక్రమాల్లో మేడపాటి షర్మిళ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాలను ప్రారంభించారు. స్థానిక పుష్కరాల రేవులో 46వ డివిజన్ ఇంచార్జ్ మేడబోయిన సునీల్ ఆధ్వర్యంలో నిరాశ్రయులకు అల్పాహారం పంపిణీ జరిగింది. ఆజాద్ చౌక్ సెంటర్లో ఎస్.కె షరీఫ్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ జరిగింది. అనంతరం ఆటో డ్రైవర్లకు ఖాకీ చొక్కాలు పంపిణీ చేశారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలోని తల్లి పిల్ల విభాగంలో లైఫ్ మెడికల్ స్టోర్ రాజేష్ , ధర్మవరపు రమణ ఆధ్వర్యంలో బ్రెడ్స్, ఫ్రూట్స్ పంపిణీ జరిగింది. రాజమండ్రి రూరల్ మండలం బొమ్మూరు జి.పి.ఆర్ జడ్పీ పి హైస్కూల్లో తోడేటి రాహుల్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలకు వారికి ఉపయోగపడే కిట్లను పంపిణీ చేయడం జరిగింది.బైపాస్ రోడ్ స్థానిక తాడితోట జంక్షన్ లో డాక్టర్ వై.యస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం దగ్గర కార్తీక్ సింగంపల్లి మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు.అనంతరం పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. 3వ వార్డు రాజేంద్రనగర్ సచివాలయంలో ఎంఎస్ఆర్ ఫాలోవర్స్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ అనంతరం సచివాలయం సిబ్బందికి భోజనాలు పంపిణీ చేశారు. స్థానిక రాజమండ్రి నందం గనిరాజు సెంటర్ సత్య సూర్య బ్లడ్ బ్యాంక్ లో కార్తీక్ సింగంపల్లి ఆధ్వర్యంలో తలసీమియా పేషెంట్ల వారికి రక్తదాన అందించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయా కార్యక్రమాలకు మేడపాటి షర్మిలారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాలను ప్రారంభించారు.ఈ వేడుకల్లో భాగంగాజాంపేట చేపల మార్కెట్ దగ్గర మత్స్యకారుల ఆధ్వర్యంలో కేక్ కటింగ్ అనంతరం మజ్జిగ పంపిణీ కార్యక్రమంలో ప్రారంభించి రహదారి భాటసారులకు మజ్జిగ అందజేశారు.ఏ.వి అప్పారావు రోడ్ ఆటో స్టాండ్ లో బొట్టు శీను ఆధ్వర్యంలో రుడా చైర్మన్ షర్మిళ రెడ్డి ని బొకే సమర్పించి ఆమెకు శుభాకాంక్షలు తెలిపి ఆమెతో కేక్ కటింగ్ అనంతరం ఆమె చేతుల మీదుగా మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది.అలాగే వైఎస్సార్సీపీ నాయకులు గుదే రఘు నరేష్, 41వ వార్డు ఇంచార్జ్ సుభాష్, 46వ వార్డు ఇంచార్జ్ తదితరులు టిటిడి కళ్యాణ మండపంలోని ఆమె నివాసం వద్ద కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. గజమాలతో సన్మానం చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే నగర ప్రముఖులు, రుడా అధికారులు, కార్యాలయం సిబ్బంది షర్మిళ రెడ్డిని కలిసి పుష్ప గుచ్చాలు అందచేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో మాజీ కార్పొరేటర్ మజ్జి నూక రత్నం, పార్లమెంట్ మైనార్టీ ఇంచార్జ్ ఎం.డి ఆరీఫ్, మైనార్టీ సెల్ విభాగం అధ్యక్షులు రబ్బాని, దాసి కిరణ్, ముస్లిం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పాదయాత్రలో న్యాయవాదుల సమస్యలను గుర్తించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి




గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి మార్చి28: గుడివాడ కోర్టు భవనముల సముదాయం వద్ద బార్ అసోసియేషన్ నాయకులు కే మురళి, యం.వి నారాయణ రెడ్డి, బహుమతుల షరీఫ్ లు మీడియాతో మాట్లాడుతూ పాదయాత్రలో న్యాయవాదుల సమస్యలను గుర్తించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, నాడు ఇచ్చిన హామీను గుర్తుంచుకొని గత ఏడాది 2020లో న్యాయవాదుల సంక్షేమానికి 25 కోట్ల నిధులు విడుదల చేశారని తెలిపారు. గతంలో ప్రభుత్వం ఇచ్చిన నిధులతోనే న్యాయవాదుల ఇన్సూరెన్సు లతో పాటుగా, కరోనా కష్టకాలంలో ఇబ్బందుల్లో ఉన్న అనేక అనేకమంది న్యాయవాదులకు సహాయం చేయగలిగామని బార్ అసోసియేషన్ నాయకులు తెలిపారు. పాదయాత్రలో ఇచ్చిన హామీను మరవకుండా నేడు 75 కోట్ల న్యాయవాద సంక్షేమ నిధి ని విడుదల చేసిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి న్యాయవాదుల పట్ల తనకు గల నిబద్ధతను చాటుకున్నారని, రాష్ట్ర న్యాయవాదుల తరుపున ఆయనకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు బార్ అసోసియేషన్ పెద్దలు చెప్పారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు జి సూర్యనారాయణ, లక్ష్మి, సత్యనారాయణ, రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీలంక పరిస్థితి ఓ హెచ్చరిక



గోకవరం ప్రజా పాలన ప్రతినిధి మార్చి 28 :శ్రీలంక పరిస్థితి ఓ హెచ్చరిక అని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా సౌత్ ఇండియా ఆర్గనైజింగ్ కార్యదర్శి పులి ప్రసాద్ అన్నారు. శ్రీలంక ఆర్థిక ఆహార సంక్షోభానికి కారణం ప్రభుత్వ అసంబద్ధ బాధ్యతారహిత ప్రజాకర్షక విధానాలే.అన్ని పేద దేశాలకు ఇది ఓ హెచ్చరిక లాంటిది మన దేశంలోనూ చాలా రాష్ట్రాలు ఎన్నికల్లో లబ్ధి పరమావధిగా అభివృద్ధిని విస్మరించి ఉచిత పథకాలను యధేచ్ఛగా అమలు చేస్తున్నాయి .ఆ విధానాలు అలాగే కొనసాగితే శ్రీలంక పరిస్థితి మనకి వస్తుంది. శ్రీలంకలో కోడి గ్రుడ్డు ధర 35 రూపాయలు, కోడి మాంసం ఖరీదు కేజీ 2000 నిత్యావసర వస్తువులు ఆకాశాన్నంటినవి. ఈ రోజున శ్రీలంక ప్రజలు ఏవి కొనుక్కుని తినేటువంటి పరిస్థితిలో లేరు.ఓ ప్రభుత్వాలు ఉచిత పథకాలను వారి యొక్క లబ్దికోసం పెట్టుకుని ప్రజలను సోమరులు గా తయారు చేస్తున్నారు అటువంటి విధానాలు మానేసి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించి రాష్ట్రం ఆర్థిక సంక్షోభం లో కూరుకుపోకుండా చూడాలని పులి ప్రసాద్ అన్నారు.

## గన్నవరం లో అసంఘటిత రంగ కార్మికులు భారీ నిరసన ప్రదర్శన




గన్నవరం,ప్రజాపాలన ప్రతినిధి మార్చి28:గన్నవరం లో అసంఘటిత కార్మికులు పెద్ద సంఖ్యలో ర్యాలీ నిర్వహించారు. మార్చి 28,29 దేశవ్యాప్త సమ్మె లో భాగంగా సోమవారం గన్నవరం పట్టణ పురవీధుల్లో సీపీఐ సిఐటియు, ఎఐటియుసి ఆధ్వర్యంలో ఆశావర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, పారిశుధ్య కార్మికులు, మధ్యాహ్నం బోజన పథకం ఏజెన్సీ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని నిరసనలు వెల్లువెత్తాయి. స్థానిక గాంధీసెంటర్లో మానవహారం నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలు ఎండకట్టారు. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. సమానపనికి సమానవేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిఐటియు మండల కార్యదర్శి మహేష్, తాతబ్బాయి, కె.వెంకటేశ్వరరావు, ఆంజనేయులు ఏఐటీయూసీ నాయకులు వాసుదేవరావు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక హక్కులను కాలరాస్తున్న మోడీ ప్రభుత్వం: సిఐటియు



సత్తెనపల్లి ప్రజాపాలన :కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా మార్చి 28 29 తేదీలలో కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా సోమవారం సార్వత్రిక క సమ్మె మొదటి రోజు విజయవంతం అయింది . ఈ సందర్భంగా పట్టణంలోని ని ఉద్యోగ , కార్మిక ,అసంఘటిత రంగ కార్మికులు స్కీం వర్కర్లు అందరూ విధులు బహిష్కరించి ముందుగా స్థానిక మార్కెట్ యార్డ్ వద్దకు చేరుకున్నారు. అక్కడ నుండి బయలుదేరిన నిరసన ప్రదర్శన స్థానిక తాలూకా సెంటర్కు చేరుకుంది . తాలూకా సెంటర్ లో ఏర్పడిన మానవహారం లో సి ఐ టి యు పశ్చిమ గుంటూరు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్ కుమార్ , రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గద్దె చలమయ్య ఐద్వా జిల్లా కార్యదర్శి గద్దె ఉమాశ్రీ,పట్టణ కార్యదర్శి ధరణికోట విమల, ఏ ఐ టి సి.. సత్తెనపల్లి నియోజకవర్గం అధ్యక్ష కార్యదర్శులు కంబాల శ్రీనివాస్ . పి. ఇర్మియ పట్టణ అధ్యక్షులు కార్యదర్శి.. డిఆర్ మస్తాన్. ఈ సి రెడ్డి అంజి రెడ్డి..సిఐటియు మండల కార్యదర్శి పెండ్యాల మహేష్, పట్టణ అధ్యక్షులు పురుషోత్తం,ఎఐటియుసి గౌరవ అధ్యక్షులు ఎన్ వేణుగోపాల్ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకురాలు గుజ్జర్లపూడి సుజాత లు మాట్లాడుతూపట్టణంలో కార్మిక చట్టాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని అన్నారు.దీనివల్ల కార్మికులు కనీసఅవసరాల కోసం ప్రభుత్వాన్ని అడిగే హక్కు కూడా లేకుండా చేస్తున్నారు. ఈ విధానాల నుంచి ప్రభుత్వం వెనక్కి తగ్గకపోతే భవిష్యత్తులో మరింత ఆందోళన నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. యం హరి పోతురాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు అవ్వారు ప్రసాదరావు, షేక్ సైదులు , షేక్ ఫాతిమా సిఐటియు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ చింతకుంట్ల వెంకయ్య, మామిడి జగన్నాధ రావు ,చేనేత కార్మిక సంఘం నాయకులు అనుముల వీరబ్రహ్మం ,ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు సింగడి సైదేశ్వరరావు, మార్కెట్ యార్డు ముఠా కార్మికులు, మున్సిపల్ కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ ,ఆటో కార్మికులు తదితర యూనియన్ నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

## ఎట్టకేలకు దీక్ష విరమించిన మాజీ ఎమ్మెల్యే బండారు



నరసాపురం, మార్చి 28 (ప్రజాపాలన ప్రతినిధి) : నరసాపురంను జిల్లాకేంద్రం చేయాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వ ఆసుపత్రిలో దీక్ష కొనసాగిస్తున్న మాజీ శాసనసభ్యులు బండారు మాధవనాయుడు అనారోగ్య దృష్ట్యా సోమవారం అఖిలపక్ష జేఏసీ నేతలు చర్చలు జరిపారు. క్రియేటిన్ అధికంగా ఉండటం, బిపి షుగర్ లెవెల్స్ పడిపోవడంతో వెంటనే ఆహారం తీసుకోవాలని లేకపోతే ఆరోగ్య ఇబ్బందులు కలుగుతాయని డాక్టర్లు సూచించడంతో ఆరోగ్యం సరిగా లేని కారణంగా వెంటనే దీక్ష విరమించాలని జేఏసీ నేతల సూచనలు, తన అభిమానుల ఒత్తిడి మేరకు మాధవనాయుడు దీక్ష విరమణకు అంగీకరించడంతో జేఏసీ నేతలు ఆయనకు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేశారు. ఈ సందర్భంగా మాధవనాయుడు మాట్లాడుతూ నరసాపురంను నాశనం చెయ్యటానికి స్థానిక ఎమ్మెల్యే ప్రసాదరాజు కంకణం కట్టుకున్నారని ఆయన విమర్శించారు. నరసాపురంకు కేటాయించిన మెడికల్ కాలేజ్, జిల్లాకేంద్రం తరలిపోయినా ఎమ్మెల్యేకు నష్టంలేదని నష్టపోయేది నియోజకవర్గ ప్రజలేనని అన్నారు. జిల్లా కేంద్రం కొరకు పోరాడే విషయంలో రాజీపడేది లేదని జెఏసి ఆధ్వర్యంలో నిరసనలు కొనసాగుతాయని మాధవనాయుడు తెలిపారు. జెఏసి నేతలు మాట్లాడుతూ జిల్లాకేంద్రం కోసం మాధవనాయుడు ఆమరణ దీక్ష చెయ్యటం సాహసోపేత చర్యని అన్నారు. ఆరోగ్యం క్షీణిస్తున్న దృష్ట్యా, డాక్టర్ల సలహామేరకు దీక్ష విరమింపజేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో డా.చినిమిల్లి సత్యనారాయణ, చిటికెల రామ్మోహనరావు, నెక్కంటి సుబ్బారావు, డా.ఇలపకుర్తి ప్రకాష్, డా.మాదంశెట్టి కోటేశ్వరరావు, కోటిపల్లి వెంకటేశ్వరరావు, కోటిపల్లి సురేష్, జక్కంశెట్టి వెంకటేశ్వరావు, తమ్మిశెట్టి బాబ్జీ, రేవు ప్రభుదాస్, పోలిశెట్టి సూరిబాబు, అంద్రాజు రామన్న, నెక్కంటి క్రాంతి కుమార్, శింగంసెట్టి తాతాజీ, రెడ్డెం శ్రీను, బస్వాని ఏడుకొండలు, కొండవీటి నరసింహారావు, అందే రంగారావు, ఆకుల నరసింహారావు, కంచర్ల నాగేశ్వరరావు, కొట్టు పండు, గుబ్బల హరిచంద్ర, వాతాడి కృష్ణ, గుగ్గిలపు మురళి, చాగంటి ఆనంద్, కడలి మోహన్, కొనతం సుబ్బారావు, కొండేటి శ్రీను, మోసుగంటి శేఖర్, కొణిదెల చిన్ని తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేషన్ వద్ద క్వారీ ప్రజల ఆందోళన

### కమీషనర్ తీరుపై బర్రె కొండబాబు ఆగ్రహం



రాజమమహేంద్రవరం సిటీ: ప్రజాపాలన ప్రతినిధి :క్వారీ ప్రాంతంలోని ప్రజల సమస్యలన్నీ పరిష్కరించే వరకు తమ పోరాటం ఆగదని కార్పొరేషన్ స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్ బర్రె కొండబాబు స్పష్టం చేసారు. క్వారీ ప్రాంతాన్ని రక్షించుకోవడానికి నగర ప్రజల సహకారంతో దశల వారీగా చేపట్టిన ఉద్యమంలో భాగంగా కార్పొరేషన్ కమీషనర్ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ క్వారీ ప్రాంత ప్రజలు పెద్దఎత్తున ఆందోళన చేపట్టారు. సోమవారం స్థానిక గోకవరం బస్టాండ్ వద్ద నున్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి బర్రె కొండబాబు ఆధ్వర్యంలో సుమారు 300 మంది ప్రజలు పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం అక్కడ నుంచి ర్యాలీగా కార్పొరేషన్ కార్యాలయానికి చేరుకుని ప్రధాన గేటు వద్ద నిరసన తెలియచేసారు. కమీషనర్ నిర్లక్ష్య వైఖరి నిరసిస్తూ పెద్దఎత్తున నినాదాలు చేసారు. బర్రె కొండబాబు క్వారీ ప్రాంతంలో నెలకొన్న సమస్యలపై ముద్రించిన కరపత్రాన్ని ఇప్పటికే ప్రజలందరికి పంపిణీ చేస్తున్నామన్నారు. గతంలో పనిచేసిన ఏ అధికారి ఈ క్వారీ ప్రాంతం పట్ల ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించ లేదని, నీటిని తోడించడం, క్వారీలు పూడ్పించడం ద్వారా అక్కడ ప్రాంత వాసులకు ప్రమాదాలు రాకుండా జాగ్రత్త వహించేవారని గుర్తు చేసారు. ఇక్కడి సమస్యలన్నీ శాశ్వతంగా పరిష్కరించే వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేసారు. కమీషనర్ తన నిర్లక్ష్య ధోరణి విడనాడి సమస్యలు పరిష్కరించే వరకు క్వారీ ప్రాంత ప్రజల ఉద్యమం సాగుతుందని హెచ్చరించారు. ఎప్పుడు తెల్లదుస్తులతో తిరిగే బర్రె కొండబాబు ఈ కార్యక్రమంలో వినూత్నంగా కార్మికులకు సంకేతంగా ఖాకీ చొక్కా, విజయానికి చిహ్నంగా నీలం ప్యాంటు, పర్యావరణ పరిరక్షణకు కండువా ధరించి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు జాన్ చార్లెస్, ఎస్కె అలీషా, బుర్తి జయకృష్ణ, గుబ్బల చంద్రమ్మ, కేతా అప్పారావు, గారా రాంబాబు, బండి సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

## ఐ.ఎఫ్.టి.యు జాతీయ కమిటీ పిలుపు విజయవంతం



రాజమహేంద్రవరం సిటీ: ప్రజా పాలన ప్రతినిధి : మార్చి 28 29 తేదీలలో దేశ వ్యాప్తంగా సార్వత్రిక సమ్మె చేయాలని ఐఎఫ్టియు జాతీయ కమిటీ పిలుపు లో భాగంగా మొదటి రోజు అనగా 28 మార్చి 2022 సోమవారం ఉదయం 9:30 గంటల నుండి స్థానిక కంబాలచెరువు పార్క్ నుండి కార్మిక ప్రదర్శన ఐ.ఎఫ్.టి.యు స్వతంత్రంగా రాజమహేంద్రవరం నగర కమిటీ ఆధ్వర్యంలో కార్మిక ప్రదర్శన ఈ ప్రదర్శన కంబాలచెరువు నుండి దేవీచౌక్ కోటిపల్లి బస్టాండ్ పుష్కర్ ఘాట్ కోటగుమ్మం చర్చి గేట్ వరకు కొన సాగింది. నగర వీధులలో నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేయాలని, ఇప్పుడున్న కార్మిక చట్టాలను కొనసాగించాలని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించ వద్దని, కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను,ఆశ,అంగన్వాడి, మధ్యాహ్న భోజనం తదితర స్కీం వర్కర్లను రెగ్యులరైజ్ చేయాలని, పెట్రోల్, డీజిల్, గ్యాస్,నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని నినదిస్తూ ప్రదర్శన సాగింది. ప్రదర్శన ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఎం దుర్గాప్రసాద్ ఐ.ఎఫ్.టి.యు తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు ఏ వి రమణ ఐఎఫ్టియు నాయకులు గుబ్బల వీరభద్రరావు మాట్లాడుతూ లేబర్ కోడ్ లుఅమలులోకి వస్తే కార్మికులు తమ హక్కులు, సౌకర్యాలు కోల్పోతారని, యజమానుల దోపిడీకి అడ్డూ అదుపు ఉండదని ఉద్యోగ భద్రత ఉండదని కార్మికులు సమ్మె హక్కు కోల్పోతారని పని భారం పెంచుతారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈరోజు వలే రేపు కూడా సమ్మెను విజయవంతం చేయాలని కార్మిక వర్గానికి కోరారు. ఈ సమ్మెకు ప్రజలు కూడా సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా కోశాధికారి డి శ్రీనివాసరావు,ఎన్ దుర్గారావు, ఆర్ సురేష్ బాబు, పెనుగొండ రాంబాబు, అల్లం లక్ష్మణరావు ,ఎస్కె షరీఫ్, పోచయ్య, సి.హెచ్ సతీష్,ఏ తాతారావు, నగేష్, ఆర్ రామకృష్ణ, పి రామకృష్ణ, కే రాజు,సి.హెచ్ శివ, చరణ్ , కాకుల వెంకటేశ్వర్లు, వి హనుమంతరావు, గుత్తుల సత్యనారాయణ,గోవిందరాజులు తదితరులు నాయకత్వం వహించారు.

## నేడే సీతానగరంలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ



గోకవరం ప్రజాపాలన ప్రతినిధి మార్చి 28: తూర్పుగోదావరి జిల్లా జగ్గంపేట మార్చి 28: జగ్గంపేట మండలం సీతానగరం గ్రామంలో రేపు అనగా నేడు తెలుగుదేశం పార్టీ 40వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ముస్తాబవుతుంది మధ్యాహ్నం మూడు గంటలకు విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ నందమూరి తారకరామారావు గారి విగ్రహాన్ని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షు లు జగ్గంపేట తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ జ్యోతుల నెహ్రూ కాకినాడ పార్లమెంటు తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు చేతుల మీదుగా విగ్రహాన్ని ఆవిష్కరించి తెలుగుదేశం పార్టీ 40వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ప్రారంభిస్తారు. తెలుగుదేశం పార్టీ స్థాపించినప్పటి నుండి పార్టీలో కొనసాగుతున్న 40 మంది కార్యకర్తలకు ఘన సన్మానం చేస్తారు. ముందుగా జగ్గంపేట లోని రావులమ్మ నగర్ లోని జ్యోతుల నవీన్ ఇంటి వద్ద నుండి మధ్యాహ్నం రెండు గంటలకు బైక్ ర్యాలీ గా బయలుదేరి సీతానగరం చేరుకుంటారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట నియోజకవర్గం లోని జగ్గంపేట గండేపల్లి కిర్లంపూడి గోకవరం మండలలా నుంచి అధిక సంఖ్యలో టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## పల్లెపల్లెకు అంబేద్కర్



మార్కాపురం మార్చి 28 ప్రజాపాలన ప్రతినిధి. ప్రకాశంజిల్లా మార్కాపురం పట్టణం మూడో వార్డులోని మఠం కాలనీలో పల్లె పల్లెకు అంబేద్కర్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథులుగా ప్రముఖ అంబేద్కరిస్ట్ డాక్టర్ కె రాహుల్, బహుజన నాయకులు నూతలపాటి రాజులు పాల్గొని డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చరిత్ర, రాజ్యాంగం యొక్క విలువలు మహిళల యొక్క హక్కుల" గురించి రాజ్యాధికారం యొక్క ఆవశ్యకత ఓటు విలువ గురించి ప్రజలకు బోధించడం జరిగింది. అనంతరం రిటైర్డ్ ఐఏఎస్, ఆంధ్రప్రదేశ్ ఎస్సీ, ఎస్టీ కమీషన్ ఓఎస్డీ ఆర్. సుబ్బారావు బహూకరించిన సవేరా రచన డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ జీవిత చరిత్ర పుస్తకాలను డాక్టర్ రాహుల్ చేతులమీదుగా విద్యార్థులకు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనారిటీల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతగుంట్ల బాబు, సమాఖ్య జిల్లా నాయకులు, నూతలపాటి చెన్నకేశవులు, నర్సబాబు, జాను, వెంకటేశ్వర్లు, బాబూరావుతో పాటు గ్రామ ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

## వైసిపి ట్రేడ్ యూనియన్ పదకొండవ ఆవిర్భావ కార్యక్రమాలు



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి మార్చి 28 : గుడివాడ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ ట్రేడ్ యూనియన్ పదకొండవ ఆవిర్భావ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ వైఎస్ఆర్సీపీ అధ్యక్షుడు గొర్ల శ్రీను, ట్రేడ్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి తులిమిల్లి యషయ్య లు పార్టీ జెండాను ఎగురవేశారు. పాదయాత్రలో రాష్ట్రంలోని కార్మిక ,కర్షక వర్గాల సమస్యలను గుర్తించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే కార్మిక సమస్యలపై దృష్టి పెట్టి , వాటి పరిష్కార చర్యలు తీసుకున్నట్లు పట్టణ వైసీపీ అధ్యక్షుడు గొర్ల శ్రీను తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ మోంద్రు సునీత వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులు మెండ చంద్రపాల్, చుండూరు శేఖర్, కొంకితల ఆంజనేయ ప్రసాద్, మూడేడ్ల ఉమా తదితరులు పాల్గొన్నారు.

# ఉగాది నుండి భీమవరంలో కొత్తజిల్లా పాలన ప్రారంభం



భీమవరం, మార్చి 28 (ప్రజాపాలన ప్రతినిధి): ఉగాది నుండి భీమవరం కొత్త జిల్లానుండి పాలన ప్రారంభించేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలని దీనికి సంబంధించి ప్రాధమిక ఏర్పాట్లు పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ ప్రసన్నవెంకటేష్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన పట్టణంలోని చైతన్య ఇంజనీరింగ్ కాలేజీ భవనాన్ని జాయింట్ కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్, అధికారులతో కలిసి పరిశీలించారు. శాఖల వారీగా గదులను కేటాయించి స్వయంగా కార్యాలయం పేరును కలెక్టరు గోడపై వ్రాశారు. కొత్త జిల్లాలో ఏర్పాటు చేయనున్న కార్యాలయాలు, మౌలిక సదుపాయాల ఏర్పాట్లను అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భీమవరం జిల్లా కేంద్రంగా కొత్తగా ఏర్పాటుచేయనున్న జిల్లాలో ఉగాది నుండి కొత్త కార్యాలయాలు పనిచేసేవిధంగా అధికారులు, సిబ్బంది సిద్ధం కావాలని కొత్తజిల్లా పేరుతో కార్యాలయాల బోర్డులు, అధికారుల హోదాలతో కూడిన బోర్డులు సిద్ధం చేయాలన్నారు. శాఖల వారీగా కార్యాలయాల బోర్డులు ప్రభుత్వలోగోతో బోర్డులు ఉండాలన్నారు. కొత్తగా ఏర్పాటయ్యే జిల్లా కార్యాలయాలకు ఫర్నీచర్లను తరలించదానికి సిద్ధంగా ఉంచాలన్నారు. కొత్త కార్యాలయాల కేటాయింపు ఉత్తర్వులు ఒకటి రెండు రోజుల్లో ఇవ్వడం జరుగుతుందని ఉత్తర్వులు ఇచ్చిన వెంటనే ఫర్నిచర్, కంప్యూటర్లు ఇతర సామాగ్రి తరలించే విధంగా సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆయన ఆదేశించారు. కేటాయించిన అధికారులు, సిబ్బంది తక్షణమే విధులలో చేరాలని ఎవరైనా విధులలో చేరని వారు ఉన్నట్లయితే వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, సబ్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, గృహనిర్మాణశాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ టి. వేణు గోపాల్, ఆర్.అండ్.బి యస్ఈ యం.వి.నిర్మల, విద్యుత్ శాఖ అధికారిణి కెబివి లక్ష్మి, తహశీల్దార్ ఏవి రమణా రావు, మునిసిపల్ కమీషనరు యం.శ్యామల, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## స్మశానవాటికను శుభ్రం చేయించిన సర్పంచ్



ఉండి, మార్చి 28 (ప్రజాపాలన ప్రతినిధి) : రానున్న ఈస్టర్ పండుగ సందర్భంగా క్రైస్తవ సోదరులు సమాధులు సందర్శించడానికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా స్మశాన వాటికలో పేరుకుపోయిన చెత్తను శుభ్రం చేయిస్తున్నట్లు ఎన్.ఆర్.పి అగ్రహారం గ్రామ సర్పంచ్ సూరవరపు కనకదుర్గ వెంకటాచార్యులు తెలిపారు. సోమవారం ఉపాధిహామీ కూలీలతో స్మశాన వాటికలో పేరుకుపోయిన చెట్లను, చెత్తను దగ్గరుండి శుభ్రం చేయించారు .ఉపాధిహామీ పనుల ద్వారా ఇప్పటికే గ్రామంలో కాలువ గట్లు, మంచినీటి చెరువు గట్లు తదితర ప్రాంతాల్లో పారిశుధ్య పనులు నిర్వహించినట్లు సర్పంచ్ తెలిపారు. స్మశాన వాటికలో చెత్తను సర్పంచ్ దగ్గరుండి శుభ్రం చేయించడం పట్ల క్రైస్తవ సోదరులు హర్షం వ్యక్తం చేశారు.

## ఉదయభానుడి కి మంత్రి పదవి వరించనుందా..?



జగ్గయ్యపేట మార్చ్ 28 ప్రజా పాలన ప్రతినిధి: పశ్చి మ కృష్ణాలో తనదైన శైలిలో బాగా గుర్తింపు ఉన్న వ్య క్తి జగ్గయ్యపేట శాసనసభ్యులు ప్రభుత్వ విప్ సామి నేని ఉదయభాను అని చెప్పడానికి ఎలాంటి సందే హం లేదు గత 30 సంవత్సరాల నుంచి రాజకీయ జీ వితంలో ఎన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించిన వ్య క్తిగా చెప్పవచ్చు సుదీర్ఘ రాజకీయ జీవితంలో ప్రజల లో సముచిత స్థానం ఉన్న దని చెప్పవచ్చు వారి తం డ్రి దగ్గర నుంచి వచ్చిన నాయకత్వ లక్షణాలు అత న్ని ఇక్కడ వరకు తీసుకు వచ్చాయని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు అనేక ఒడిదుడుకులు ఎ దుర్కొని నిలదొక్కుకున్న వ్యక్తిగా సమర్థుడుగ చెప్పవ చ్చు. ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డి నాయకత్వంలో మంచి పేరు సంపాదించు కున్న వ్యక్తిగా అందరికీ సు పరిచితం రెండోసారి మం త్రివర్గ విస్తరణలో ఆయనకి మంత్రి పదవి ఖాయమని అనిపిస్తున్నది.ఎంతోమంది ఆశావహుల జాబితాలో మంత్రి పదవి దక్కడం ఖా యమని నానుడి వినిపిస్తున్నది ఉదయభానుడి మం త్రివర్గంలో చోటు దొ రకాలని ప్రజలు కోరుకుంటున్నారని వినికిడి ఎలాంటి పని అయినా ఎక్కడినుంచైనా ఒక మాటతో చేయగలిగే చతురత చాణిక్యత ఆయ నలో ఉన్నాయని ప్ర జల విశ్వాసం ఇలాంటి ఉదయ భానుడికి మంత్రి పదవి రావాలని ఆశిద్దాం.

## మిస్ ఆంధ్రప్రదేశ్ విజేతగా గాయత్రి, మిసెస్ ఆంధ్రప్రదేశ్ విజేతగా తేజప్రియ ఎంపిక



విజయవాడ,ప్రజాపాలన:మిస్, మిసెస్ ఆంధ్రప్రదేశ్ పోటీలలో మిస్ కేటగిరీ లో గట్టి గాయత్రి, మిసెస్ పోటీలలో విజేతగా తేజప్రియ గరిమెళ్ల విజేతలుగా ఎంపిక అయ్యారని ప్రోగ్రాం నిర్వాహకులు సతీష్ అడ్డాల తెలిపారు.సతీష్ అడ్డాల సమర్పించు మిస్, మిసెస్ ఆంధ్రప్రదేశ్ పోటీలు జరిగాయి.ఈ మేరకు ఆదివారం సీతారామపురంలో ఎమ్.ఎఫ్.ఐ యాక్టింగ్ స్కూల్ ల్ మిస్ అండ్ మిసెస్ సక్సెస్ మీట్ జరిగింది.ఈ సందర్భంగా సతీష్ అడ్డాల మాట్లాడుతూ మిస్ అండ్ మిసెస్ పోటీలలో 22 జిల్లాలు నుంచి 225 మంది పాల్గొన్నారన్నారు. మిస్ కేటగిరీ లో 24 మంది మిసెస్ కేటగిరీ లో 16 మంది ఫైనల్ కి చేరుకున్నారన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీ భరత్ మార్గాని, తెలుగు సినిమా దర్శకుడు శ్రీకాంత్ అడ్డాల ఈ పోటీలకు జడ్జి లుగా వ్యవహరించారన్నారు. మిస్ కేటగిరీ లో గట్టి గాయత్రి విజేతగా, నంద్యాల హర్షిత 1వ రన్నరప్‌గానూ, తేజస్విని 2వ రన్నరప్‌గా గెలిచారన్నారు.శ్రీమతి ఆంధ్రప్రదేశ్‌గా తేజ ప్రియ గరిమెళ్ల విజేతగా నిలిచారన్నారు.1వ రన్నరప్‌గా అభినయ, 2వ రన్నరప్‌గా సిరందాసు లావణ్య గెలిచారని తెలియజేశారు.

## రాష్ట్ర మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, బాలినేని ప్రణీత్ రెడ్డిలపై దామచర్ల జనార్ధనరావు విమర్శలు తగదు



ఒంగోలు మార్చి 28 ప్రజాపాలన ప్రతినిధి. ఒంగోలు మాజీ ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధనరావు 2014 నుండి 2019 వరకు అధికారంలో ఉన్న ఈ మధ్య కాలంలో ఏనాడూ టీడీపీ కార్యకర్తలనుగానీ అభిమానులనుగానీ పట్టించుకోకపోగా తాజాగా ప్రకాశంజిల్లా ఒంగోలు నగర టీడీపీ ఆధ్వర్యంలో ఒంగోలులో ఏర్పాటు చేసిన ఆత్మ గౌరవసభలో రాష్ట్ర మంత్రివర్యులు బాలినేని శ్రీనివాసరెడ్డితో పాటు ఆయన తనయుడు బాలినేని ప్రణీత్ రెడ్డిపై విమర్శలు గుప్పించడం సరైనది కాదని ఒంగోలు నగర వైఎస్సార్సీపీ నాయకులు తెలిపారు. రాష్ట్ర మంత్రివర్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి ఆయన తనయుడు బాలినేని ప్రణీత్ రెడ్డిని విమర్శించే స్థాయి దామచర్ల జనార్ధనరావుకి లేదని వారు అన్నారు. అయినా ఈ ఆత్మగౌరవసభ పెట్టాల్సింది ఇప్పుడు కాదని ఆయన ఒంగోలు ఎమ్మెల్యేగా ఉన్న ఐదేళ్ల కాలం పెట్టాల్సిందని వారు తెలిపారు. దామచర్ల జనార్ధనరావు ఎమ్మెల్యేగా ఉన్న ఐదేళ్ల కాలంలో తన పార్టీలో ఉన్న టీడీపీ కార్యకర్తలను ఎలా దగ్గరకు తీశారో ఎలా గౌరవించారో ఒంగోలు నియోజకవర్గపరిధిలోని ప్రతిఒక్క టీడీపీ కార్యకర్తకు తెలుసని వారు తెలిపారు. వైఎస్సార్సీపీ అంటేనే పేదలపార్టీ అని బాలినేని శ్రీనివాసరెడ్డి అంటేనే పేదల పెన్నిధి అని ఒంగోలు నగర వైఎస్సార్సీపీ నాయకులు తెలిపారు. ఇకనైనా దామచర్ల జనార్ధనరావు బాలినేని శ్రీనివాసరెడ్డి ఆయన తనయుడు బాలినేని ప్రణీత్ రెడ్డిలపై తన విమర్శలు మానుకోకపోతే రాబోయే రోజుల్లో వైఎస్సార్సీపీ కార్యకర్తలు దామచర్ల జనార్ధనరావు ఒంగోలు నియోజకవర్గంలోనే తిరగనీయరని వారు దామచర్ల జనార్ధనరావుని హెచ్చరించారు.

## జిల్లా కేంద్రం కోరుతూ కొనసాగుతున్న నిరసన దీక్షలు



నరసాపురం, మార్చి 28 (ప్రజాపాలన ప్రతినిధి) : నరసాపురంను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని కోరుతూ అఖిలపక్ష జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమాల్లో భాగంగా 56 వ రోజు సోమవారం పట్టణంలోని 26 వ వార్డుకు చెందిన జనసేన పార్టీనేత గంటా కృష్ణ ఆధ్వర్యంలో జనసైనికులు రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు.ఈ రిలే నిరాహార దీక్షలో గంటా వెంకట కృష్ణారావు, గాది ఆదిబాబు, తోట రమణ, అల్లం సుభాష్, పలివెల నాగ శ్రీ పవన్, వోరేడి సాయి, మంతెన పవన్, ద్వారా రాజేష్, జక్కంపూడి నాగ విజయ్, సుంకర ప్రభాకర్ మూర్తి, నిల్లా సతీష్, నిల్లా సుబ్బారాయుడు, పొన్నాల దుర్గ, కొమ్మూరి పూర్ణచంద్రరావు, చాటలూరి పవన్ తదితరులు పాల్గొనగా వీరికి సంఘీభావంగా అఖిలపక్ష నేతలు నెక్కంటి సుబ్బారావు, బొమ్మిడి నాయకర్, డాక్టర్ ఇలపకుర్తి ప్రకాష్, ఆరేటి మృత్యుంజయరావు, కోటిపల్లి సురేష్, పోలిశెట్టి సాంబ, కోటిపల్లి వెంకటేశ్వరరావు, పోలిశెట్టి సూరిబాబు, కొణిదల శ్రీనివాస్, చెన్నంశెట్టి నాగు తదితరులు పాల్గొని తమ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు జేఏసీ నేతలు మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజల మనోభావాలను పరిగణలోకి తీసుకొని జిల్లా కేంద్రంపై ప్రభుత్వం పునరాలోచన చేసి అన్ని విధాలుగా వెనుకబడిన ప్రాంతమైన నరసాపురంలోనే జిల్లా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు.

# సంక్షేమ సైన్యం మనసొంతం




సత్తెనపల్లి : ప్రజాపాలన : ప్రతి గ్రామంలోనూ ప్రభుత్వ ఫలాలను గడప గడపకు తీసుకెళ్లే సంక్షేమ సైన్యం మనకు అండగా ఉందని, ఫించన్‌ల పంపిణీని పండుగ వాతావరణంలో ప్రతి నెలా పంపిణీ చేద్దామని శాసనసభ్యులు అంబటి రాంబాబు పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని నియోజకవర్గ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మూడు మండలాల నాయకుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా అంబటి మాట్లాడుతూ ప్రజలు మనకు అధికారం ఇచ్చి మూడేళ్లు పూర్తి కావచ్చిందని, ముఖ్యమంత్రి జగన్‌మోహనరెడ్డి ఆదేశాల మేరకు రానున్న రెండేళ్లు గ్రామ నాయకత్వం చురుగ్గా పనిచేయాలని, నిత్యం ప్రజలతో మమేకమవ్వాలని సూచించారు. పార్టీల, వర్గాల కతీతంగా ప్రతి గ్రామంలోనూ గతంలో ఎన్నడూ లేని విధంగా అత్యధిక సంఖ్యలో ఫించన్లు పంపిణీ చేస్తున్నామన్నారు.ప్రతినెలా 1వ తేదీన ఉదయం 6 గంటల లోపు మండలంలో ఎంపిక చేసిన గ్రామంలో మండల నాయకత్వం అంతా ఆ గ్రామానికి వెళ్లి ఫించన్లు పూర్తి అయ్యేవరకు ఉండాలని ఆదేశించారు.నేను ఏప్రియల్ 1వ తేదీన నకరికల్లు మండలంలోని కళ్లకుంట గ్రామంలో ఫించన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటున్నానన్నారు. మిగిలిన మండల నాయకులు కూడా మీరు ఎంపిక చేసుకున్న గ్రామాల్లో కోలాహలంగా , పండుగల వాతావరణంలో వృద్దులకు, వికలాంగులకు, ఇతరులకు ఫించన్‌లు పంపిణీ చేయడం ద్వారా లబ్దిదారులలో భరోసా కల్పించినవారమవుతామన్నారు. పార్టీ నాయకులు, ప్రభుత్వ అధికారులు సమిష్టిగా గ్రామంలో పర్యటించడం ద్వారా స్దానిక చిన్న చిన్న సమస్యలను కూడా పరిష్కరించే అవకాశం ఉందన్నారు. ప్రజల నుండి మంచి ఆదరణ లభిస్తుందన్నారు. సత్తెనపల్లి రూరల్‌లో కొమెరపూడి, ముప్పాళ్లలో లంకెలకూరపాడు, రాజుపాలెంలో గణపవరం గ్రామాల్లో ఫించన్‌ల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని నాయకులు పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఏఎంసి ఛైర్మన్ రావిపాటి పురుషోత్తమరావు, రాజుపాలెం మండల కన్వీనర్ యేపూరి శ్రీనివాసరావు, ఎంపిజేఆర్ లింగారెడ్డి, రాజుపాలెం ఎంపిపి తేలుకుట్ల రాజేశ్వరి, నకరికల్లు ఎంపిపి మేచారపు అనురాధ, జిల్లా రైతు సలహామండలి సభ్యులు కళ్లం విజయభాస్కరరెడ్డి, బాసు లింగారెడ్డి, మర్రి సుబ్బారెడ్డి, కట్టా సాంబయ్య ,శిరిగిరి గోపాలరావు, రెండెద్దుల వెంకటేశ్వరరెడ్డి, దొంతిరెడ్డి శ్రీనివాసరాసరెడ్డి, తేలుకుట్ల చంద్రమౌళి పలు గ్రామాల నేతలు తదితరులున్నారు.

## ప్రభుత్వరంగ సంస్థల అమ్మకాలను ఆపాలి



నరసాపురం, మార్చి 28 (ప్రజాపాలన ప్రతినిధి) : ప్రభుత్వరంగ సంస్థల అమ్మకాన్ని వ్యతిరేకిస్తూ లేబర్ కోడ్లను రద్దుచేయాలని, సమాన పనికి సమాన వేతనం కల్పించాలని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్త సమ్మెలో భాగంగా సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం వివిధ ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులు వివిధరంగాల కార్మికులు స్థానిక బస్టాండ్ సెంటర్ నుండి పట్టణంలోని ప్రధాన వీధులలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ సెంటర్లో నిర్వహించిన సభలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు, జిల్లా నాయకులు కౌరు పెద్దిరాజు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం లాభాలలో నడుస్తున్న ప్రభుత్వరంగ సంస్థలైన ఎల్ఐసి, బ్యాంకింగ్, రైల్వే, విమానాలు, ఓడరేవులు, విశాఖ స్టీల్ ప్లాంటును అప్పనంగా కార్పొరేట్ సంస్థలకు అమ్మకాలు పెడుతున్నారని విమర్శించారు. స్వాతంత్రానికి ముందు బ్రిటిష్ ప్రభుత్వంతో పోరాడి సాధించుకున్న 44 రకాల కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మికులు, ఉద్యోగుల హక్కులను కాలరాస్తూ నాలుగు లేబర్ కోర్టుగా మార్చిందని ఈ లేబర్ కోర్టును తక్షణం రద్దుచేయాలని వారు డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ రంగాలలో మరియు అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు సమాన పనికి సమాన వేతనం కల్పించాలని కోరారు. సుప్రీంకోర్టు చెప్పినట్లు ప్రతి కార్మికుడికి కనీస వేతనం 26,000 అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు మార్కండేయులు, ఎల్ఐసి నాయకులు రాజబాబు, అంగన్వాడి నాయకురాలు రాజేశ్వరి, ఆశా నాయకురాలు బేగం, కొబ్బరి వలుపు ధింపు సంఘం నాయకులు వంగసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి పై నిరసన ప్రదర్శన చేస్తున్న కార్మి కులు




కంచికచర్ల మార్చి 28 (ప్రజాపాలన ప్రతినిధి) కేంద్ర ప్ర భుత్వం అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా కార్మిక సంఘాల పిలుపు మేరకు సిఐటియు ఆధ్వ ర్యంలో సోమవారం కంచికచర్ల లో ఆయా రంగాల కా ర్మికులు నిరసన ప్రదర్శన చేశారు. స్థానిక సిఐటియు కార్యాలయం వద్ద నుండి జాతీయ రహదారి పై చెవి టికల్లు రోడ్డు సెంటర్, నవరంగ్ సెంటర్, బంక్ సెంటర్, నెహ్రూ సెంటర్, జుజ్జూరు రోడ్డు లో నిరసన ప్రదర్శన సాగింది. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం డౌన్ డౌన్, పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలని. అధిక ధ రలను నిలువరించాలని, కార్మిక చట్టాల ప్రకారం ప్రతి కార్మికుడికి పనికి తగ్గ కనీస వేతనం అమలు చేయాల ని, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల ను రెగ్యులర్ చేయాలని డిమాండ్ లతో నినాదాలు చేశారు. స్థానిక సిఐటియు కార్యాలయం వద్ద జాతీయ రహదారిపై ధ ర్నా చేస్తూ నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవ సాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కోట కళ్యాణ్, సిఐటియు జిల్లా నాయకులు యన్ నాగేశ్వరరావు, మండల అధ్యక్షుడు బెజ్జం భూషణం, బిల్డింగ్ వర్కర్స యూనియన్ మండల అధ్యక్షుడు సయ్యద్ ఖాశిం, మధ్యాహ్న భోజన పథకం కార్మిక సంఘం నాయకు లు శేషం ప్రభారాణి, విజయలక్ష్మి, ఆశావర్కర్లు రోజ్ మేరి, పుల్లమ్మ, ఝాన్సీ సిపిఎం నాయకులు బుజ్జి త దితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ సీపీ పాలనలోనే ఆలయాలకు పూర్వవైభవం

**సెంట్రల్లో 3 ప్రముఖ ఆలయాల అభివృద్ధికి రూ. కోటి 83 లక్షలు మంజూరు: ఎమ్మెల్యే మల్లాది విష్ణు**



విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి : రాష్ట్రంలో దేవాలయాల అభివృద్ధికి వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వం కట్టుబడి ఉందని సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు మల్లాది విష్ణు అన్నారు. ఇందులో భాగంగా ఆలయాల అభివృద్ధికి విశేషంగా నిధులు కేటాయిస్తున్నట్లు వెల్లడించారు. 2021-22 ఆర్థిక సంవత్సరానికిగానూ సెంట్రల్ నియోజకవర్గంలోని మూడు ప్రసిద్ధ ఆలయాల అభివృద్ధికి రూ. కోటి 83 లక్షలు మంజూరైనట్లు ఓ ప్రకటనలో తెలిపారు. సత్యనారాయణపురంలోని శ్రీ కాశీవిశ్వేశ్వర స్వామి ఆలయానికి రూ. 70 లక్షలు., గవర్నర్ పేటలోని శ్రీ కాశీ విశ్వేశ్వర అన్నపూర్ణ దేవస్థానానికి రూ. 95 లక్షలు., తుమ్మలపల్లి కళాక్షేత్రం వెనుక భాగాన ఉన్న శ్రీ వీరబాబు స్వామి ఆలయానికి రూ. 18 లక్షలు మంజూరైనట్లు వివరించారు. గత ఆర్థిక సంవత్సరంలోనూ శ్రీ వీరబాబు స్వామి ఆలయ పునః నిర్మాణానికి రూ. 13 లక్షలు., సింగ్ నగర్ లోని శ్రీ సీతారామ లక్ష్మణ సమేత శ్రీ దాసాంజనేయ స్వామి దేవస్థాన అభివృద్ధికి రూ. 15 లక్షలు మంజూరు అయినట్లు వెల్లడించారు. ఈ నిధులతో ఆయా దేవాలయాలలో ముఖద్వారాలు, యాగశాలలు, అభిషేక మండపాలు, వ్రత మండపాలు, యజ్ఞ మండపాలు, ఆఫీస్ కార్యాలయాల నిర్మాణాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రతి ఆలయంలోనూ గోశాల ఉండేలా చూస్తామని ఉద్ఘాటించారు. అలాగే దేవాలయాలకు వచ్చే భక్తులకు వసతి సదుపాయాల కల్పనలోనూ ఎక్కడా రాజీ పడకూడదని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అనేక సందర్భాలలో స్పష్టం చేశారని మల్లాది విష్ణు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న కార్యక్రమాలతో ప్రజలలో ఆధ్యాత్మికత వెల్లివిరుస్తోందన్నారు. హిందూ ధర్మాన్ని కాపాడుతూ, దేవాలయాల వ్యవస్థను ఎల్లవేళలా పరిరక్షిస్తూ ముందుకు సాగుతున్న సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి అన్ని దేవుళ్ల ఆశీస్సులు ఉండాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.

## కంకర మిల్లు లో లోడర్ హైడ్రాలిక్ మీద పడి ఒకరు మృతి



చీమకుర్తి (ప్రజాపాలన):ప్రకాశం జిల్లా చీమకుర్తి మండలం బుదవాడ గ్రామంలో ని కంకర మిల్లు లో ప్రమాదవశాత్తు లోడర్ హైడ్రాలిక్ మీద పడడం తో మర్రి చెట్ల పాలెం గ్రామానికి చెందిన అన్నపురెడ్డి వడ్డికాసుల రెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడు. చీమకుర్తి ఎస్సై దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా రామ్ చరణ్ పుట్టినరోజు వేడుకలు



ఉండి, మార్చి 28 (ప్రజాపాలన ప్రతినిధి) : మెగాస్టార్ చిరంజీవి కుమారుడు, మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ పుట్టినరోజు వేడుకలను ఉండి మండలంలోని మహాదేవపట్నం సుగుణ ఫౌండేషన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మెగా పవర్ స్టార్ యూత్ అభిమానులు మాట్లాడుతూ తమ అభిమాన నటుడు రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా మహాదేవపట్నం గ్రామంలోని సుగుణ వృద్ధాశ్రమంలో సుమారు 20 మంది వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం ఆశ్రమం వద్ద రామ్ చరణ్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి కేక్ కట్ చేసి అభిమానులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మెగా పవర్ స్టార్ యూత్ సభ్యులు సానబోయిన ప్రసాద్, సానబోయిన రాఘవులు, జక్క%శీ%శెట్టి ప్రసాద్, కుదుపూడి పాండు, పాల నాగరాజు, గుత్తుల గోపి, మామిడిశెట్టి సుబ్బారావు, జుత్తిగ మోషే, గుమ్మల శివ, కేతా రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకునేందుకు నిరంతరం శ్రమించాలి:వ్యక్తిత్వ వికాస నిపుణులుఫణి కుమార్



కంచికచర్ల మార్చి 28(ప్రజాపాలన ప్రతినిధి) లక్ష్య సా ధన కోసం విద్యార్థులు పట్టుదలతో చదవాలని విజ యవాడకు చెందిన ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణు డు యం.వి. ఫణి కుమార్ సూచించారు. స్థానిక జడ్పి జిల్లా ఉన్నత పాఠశాలలో పదో తరగతి పరీక్షలు – పా టించాల్సిన జాగ్రత్తలు అనే అంశంపై సోమవారం వి ద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకునేందుకు నిరంతరం శ్రమించాలన్నారు. విద్యా ర్థులు కలలు కని వాటిని సాకారం చేసుకునే దిశగా ప్ర యత్నించాలని చెప్పారు. పరీక్షల్లో విజయం సాధిం చాలంటే పట్టుదలతో పాటు కృతనిశ్చయం కలిగి ఉం డాలని సూచించారు. ఏకాగ్రతను పెంపొందించుకుం టే సులభంగా లక్ష్యాలను చేరుకోవచ్చని చెప్పారు. స బ్జెక్టుల వారీగా ప్రణాళికలు తయారు చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యు డు శాఖమూరి శ్రీనివాస్ ప్రసాద్,ఎస్. టి. యు జిల్లా ఆర్థికకార్యదర్శివి.బీక్షమయ్య,ఉపాధ్యాయలుయం.వాసుబాబు,కె. ఝాన్సి, బి. శ్రీదేవి, యం. మురళి, కృష్ణ, ఎ. సునీత, పుల్లారావు, వి.జె. కృష్టాఫర్, కె. బాబు రావు, పి. ప్రేమలత, వై. కిషోర్ బాబు, బి. పావని, కె. రవికూమార్, కనకరాజు పాల్గొన్నారు.

## కీసర నుంచి గండేపల్లి వెళ్లే రోడ్డు లో ప్రతిరోజు ట్రాఫి క్ అంతరాయం



కంచికచర్ల మార్చి 28(ప్రజాపాలన ప్రతినిధి) రహదారి అక్రమాలకు గురికావడంతో వాహన చోదకులు ఇబ్బం దులు ఎదుర్కోవలసి వస్తుందని పలు వాహనదా రు లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని కీసర గ్రామం నుంచి గండేపల్లి వెళ్లే ప్రధాన రహదారి పై ఇరువైపుల పలు దుకాణాలు అక్రమ నిర్మాణం చేయడంతో రోడ్డు విస్తరణ తగ్గిపో యి దుకాణాలకు వచ్చే వాహనాలు రోడ్డుపైన నిలుపు దల చేయడంతో ప్రతిరోజు ట్రాఫిక్ అంతరాయం కలు గుతుంది ఆ రోడ్డు మార్గం ప్రతినిత్యం వందల సంఖ్య లో వాహనాలు సెంటిని ఫ్యాక్టరీ సంబంధించి పలు లారీలు రహదారి పైనే ప్రయాణం చేయాల్సి ఉంది ఈ తరుణంలో రోడ్డు విస్తరణ తగ్గిపోవడంతో వాహనాలు గంటల తరబడి ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వ స్తుంది రహదారి సమస్యపై పలుమార్లు పలు పేపర్ లో వార్తలు విస్తరించిన అప్పటికీ అధికారులు కనీసం కన్నెత్తి చూడడం లేదని వాహనదారులు ఆగ్రహం వ్య క్తం చేస్తున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి తగు చర్యలు చేపట్టాలని వాహ న చోదకులు కోరుతున్నారు

## కదం తొక్కిన కార్మిక లోకం.. రెపరెపలాడించిన ఎర్రజెండా



నందిగామ మార్చి 28 ప్రజా పాలన ప్రతినిధి:దేశవ్యా ప్త సమ్మెలో భాగంగా మున్సిపల్ ఆఫీసు నుండి ము న్సిపల్ కార్మికులు అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్ప ర్స్ ఆశ వర్కర్ మధ్యాహ్న భోజన కార్మికులు కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికులు ఈ సమ్మెలో పాల్గొని ము న్సిపల్ ఆఫీసు నుండి ప్రదర్శనగా బయలుదేరి రథం నుండి గాంధీ సెంటర్ లో ముగింపు సభ జరిగింది.ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యద ర్శి కే గోపాల్ మాట్లాడుతూకేంద్రంలో మోడీ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాతప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ చేస్తుంది కార్మికులు కనీస వేతనాలు చ ట్టం అమలు చేయటం లేదు 44 చట్టాల్లోని 4 లేబర్ కోడ్ గా మార్చేసి పెట్టుబడిదారులు కార్పొరేట్లకు అ నుకూలంగా ఈ ప్రభుత్వం చట్టాలు చేస్తుంది బ్యాంకు రైల్వే పోస్టల్ బిఎస్ఎన్ఎల్ మొత్తం ప్రైవేటీకరణ చే సింది కార్పొరేట్ కుదరదు అర్థంగా కేంద్ర ప్రభుత్వం వ్య వహరిస్తోంది రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్ట్ ఔట్ సో ర్సింగ్ కార్మికులకు ప్రభుత్వ ఉ ద్యోగులుగా గుర్తించ కుండా ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా సంక్షేమ పథకా లు అమలు కాకుండా కార్మికుల పొట్ట కొడుతుంది అన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పౌర సం క్షేమ సంఘం కన్వీనర్ సయ్యద్ కాశిం, రైతు సంఘం నాయకులు చూండూరు.సుబ్బారావు, ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి గోపీనాయక్, సిఐటియు నాయ కులు వెంకటేశ్వరావు, డివైఎఫ్ఐ నాయకులు జక్కుల రవి, దామోదర్ లాజరు ప్రజా సంఘాల నాయకులు అంగన్వాడి వర్కర్స్ యూనియన్ ప్రాజెక్ట్ నాయకు రా లు సరళ, దుర్గ, ఆశ వర్కర్స్ యూనియన్ నా యకు లు కవిత, తిరుమల దేవి, నాగమణి, మార్తమ్మ, మ ధ్యాహ్న భోజనం వర్కర్స్ యూనియన్ నాయకులు అధురి సుశీల, నాగేంద్రం, లక్ష్మి, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు మాణిక్యం, పిచ్చయ్య, బేబీ, నాగరాజు, నాయకులు కార్మికులు తదితరులు పా ల్గొ న్నారు.

## నూతన ఆర్ఓ ప్లాంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే మొండితోక జగన్మోహనరావు



చందర్లపాడు మార్చి 28 ప్రజా పాలన ప్రతినిధి: మం డల పరిధిలో కొనాయపాలెం గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగవరపు లక్ష్మీపతిగారు నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్వో వాటర్ ప్లాంట్ ను ఎమ్మెల్యే మొండితోక జగన్మోహనరావు లాంఛనంగాప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూరానున్న వేసవి కాలంలో ప్రజలకు మంచినీటి అ వసరాలు తీర్చడం కోసం వాటర్ ప్లాంట్ ను గ్రామంలో ఏర్పాటు చేసి ప్రజలకు ఉచితంగా శుద్ధమైన త్రాగునీ టిని సరఫరా చేస్తున్న గ్రామ నాయకులు గంగవరపు లక్ష్మీపతిని ఎమ్మెల్యే అభినందించారు.ఈ కార్యక్ర మంలో స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ,గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# పరిపూర్ణ స్వచ్ఛతకు సమిష్టికృషిచేద్దాం



సత్తెనపల్లి:ప్రజాపాలన :పరిపూర్ణ స్వచ్ఛ సత్తెనపల్లి కి సమిష్టిగా కృషి చేద్దామని శాసనసభ్యులు అంబటి రాంబాబు పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని 29 వ వార్డు ఇన్చార్జి, మున్సిపల్ కౌన్సిల్ కోఆప్షన్ సభ్యులు షేక్ సహారా మౌలాలి ఆధ్వర్యంలో డస్ట్‌బిన్‌ల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ నాయకులు చల్లంచర్ల సాంబశివరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అంబటి మాట్లాడుతూ నియోజకవర్గంలో స్వచ్ఛతలో జిల్లాలోనే ముందువరుసలో ఉండేందుకు నిరంతరం కృషిచేస్తున్నామన్నారు. దాతల సహకారంతో డస్ట్‌బిన్‌లను అందించి, తడిపొడి చెత్తపై నేరుగా గృహిణిలులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. వ్యర్థాలను నిర్వహించాల్సిన, వేరుచేసి మున్సిపల్ సిబ్బందికి ఇవ్వాల్సిన ఆవస్యకతను ఆయన మహిళలకు స్పష్టంగా తెలియజేశారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, కార్యక్రమాలను వివరించారు. కమీషనర్ షమ్మి మాట్లాడుతూ స్వచ్ఛత, పారిశుధ్యం, వ్యర్థాల నిర్వహణపై మన శాసనసభ్యుల వారు ప్రత్యేక శ్రద్ద తీసుకుంటున్నారని వివరించారు. మరే నియోజకవర్గంలోనూ ఎమ్మెల్యేలు ఇంత బాధ్యతగా, చిత్త శుద్దితో నిర్వహించడం లేదన్నారు. డస్ట్‌బిన్‌లను సైతం ప్రభుత్వ నిదులతో కాకుండా దాతల సహకారంతో అందిస్తున్నారని వివరించారు. అనంతరం డస్ట్‌బిన్‌ల పంపిణీకి ఆర్థిక సహకారం అందించిన దాతలను ఘనంగా సత్కరించి, సన్మానించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్‌లు షేక్ నాగూర్‌మీరాన్, కోటేశ్వరరావు నాయక్, కౌన్సిలర్ అచ్యుత , డస్ట్ బిన్ పంపిణీకి సహకరించిన ఖాజావలి, రఫీ, షేక్ బాజీ, షేక్ ఖాజావలి, బెల్లంకొండ నాగ సాయి ప్రసాద్ లను శాసన సభ్యుల వారు ఘనంగా సత్కరించి సన్మానించారు. పట్టణ ప్రజాప్రతినిధులు, నాయకులు ఉన్నారు.

## రాజుపాలెం మండలం లోని వీఆర్ఏలకు రెండు నెలలుగా పెండింగ్ లో ఉన్న జీతాలు వెంటనే చెల్లించాలి: సార్వత్రిక సమ్మెలో కార్మికులు డిమాండ్




ప్రజాపాలన రాజు పాలెం :రాజుపాలెం మార్చి 28:ఈ రోజు జరిగిన సార్వత్రిక సమ్మె లో రాజుపాలెం మండల కేంద్రంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అనుమల లక్ష్మీశ్వర రెడ్డి, మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు యస్.దుర్గాబాయి, గ్రామ సేవకుల సంఘం మండల నాయకులు సిద్దయ్య, మధ్యాహ్న భోజన సంఘం నాయకులు కొమెర శ్రీను శోభారాణి, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు భ్రమరాంబ, పద్మ, మహిళా సంఘం నాయకులు కుమారి, వెంకాయమ్మ, అంగన్వాడీ యూనియన్ సభ్యులు పెద్ద సంఖ్యలో తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సార్వత్రిక సమ్మెలో భాగంగా తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి రాజు పాలెం మెయిన్ రోడ్డు సెంటర్లో మానవహారం నిర్మించి, ప్రైవేటీకరణను వ్యతిరేకించాలని కనీస వేతనాలు నెలకు ఇరవై ఆరు వేల రూపాయలు ఇవ్వాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని ఢిల్లీ రైతులు చేసిన ఉద్యమ డిమాండ్లు పరిష్కరించాలని గ్రామీణ ఉపాధి హామీ పథకంలో రెండు కోట్లు పని రద్దు చేయాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా లక్ష్మీశ్వర రెడ్డి మాట్లాడుతూ తూ.గో జిల్లాలో ఏ మండలంలో లేని విధంగా కేవలం రాజుపాలెం మండలం లోనే వీఆర్ఏలకు రెండు నెలలుగా జీతాలు చెల్లించకుండా ఆపివేయాలని ఆయన తీవ్రంగా విమర్శించారు గతంలో ఇచ్చిన రికవరీ చేయాలని అధికారులు స్థానిక రెవెన్యూ అధికారులు మాట్లాడాలని ఆయన ఖండించారు ఇప్పటికైనా వెంటనే జీతాలు విడుదల చేయాలని అధికారులను హెచ్చరించారు.

## మంచినీటి ఎద్దడి నివారణకు ప్రణాళికలు సిద్ధం చేయండి

**విద్యుత్తు శాఖ ఏ ఇ గైర్హాజరు పై మండిపడిన అంబటి**



రాజుపాలెం :ప్రజాపాలన :మండలంలోని ప్రతి గ్రామంలో మంచినీటి ఎద్దడి నివారణకు సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేసి అమలు చేయాలని ఆర్ డ బ్ల్యూఎస్ శాఖాధికారులను శాసనసభ్యులు అంబటి రాంబాబు ఆదేశించారు. ఆదివారం మండల పరిషత్ సమావేశ మందిరంలో సాధారణ సర్వసభ్య సమావేశం జరిగింది ఈ సభకు మండల పరిషత్ అధ్యక్షురాలు తేలుకుట్ల రాజేశ్వరి అధ్యక్ష వహించారు ఈ సందర్భంగా అంబటి మాట్లాడుతూ మండల స్థాయి ప్రతి అధికారి సర్వసభ్య సమావేశానికి తప్పనిసరిగా హాజరు కావాల్సిందే అన్నారు గైర్హాజరైన విద్యుత్ శాఖ ఏఈ కి ఫోన్ చేసి సున్నితంగా మందలించారు.గ్రామాలలో ఉండే సమస్యలను పరిష్కరించుకునేందుకు ఇది మనకు చక్కటి వేదికన్నారు. గత సమావేశంలో పరిష్కరించలేని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మండల పరిధిలోని అసంపూర్తిగా నిలిచిపోయిన పనులను యుద్ధ ప్రాతిపదికన చేయాలని ఆదేశించారు.ప్రతి గ్రామంలో చెత్త సేకరణ పనులు సక్రమంగా చేయాలని, గ్రీన్ అంబాసిడర్లకు చెల్లించే జీతాలు 14,15 ఆర్థిక నిధుల నుండి మంజూరు చేయవద్దని, అలా చేయవలసి వస్తే ఎంపిడివో అనుమతి తోనే అందించాలన్నారు. గ్రీన్ అంబాసిడర్లు ప్రజల వద్ద వసూలు చేసిన నగదుతోనే జీతాలు ఇవ్వాలని అన్ని గ్రామాల పంచాయితీ సెక్రటరీలను ఆదేశించారు. గ్రీన్ అంబాసిడర్లు సక్రమంగా చెత్త సేకరిస్తే ప్రజలు వాళ్ళ వంతుగా తమ వాటా ఇచ్చేందుకు ముందుకు వస్తారని సూచించారు. సర్వసభ్య సమావేశానికి గైర్హాజరు అయిన అధికారు నుండి సమాధానం తీసుకోవాలని సంబందిత అధికారులను హెచ్చరించారు. విద్యుత్ ఏ ఇ గత సమావేశాలకు కూడా రాకపోవడంతో సదరు శాఖ డి ఇ తో ఫోన్ లో మాట్లాడి ఏ ఇ పరిస్థితి ఇలానే ఉంటే చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.జడ్పీటీసీ సభ్యులు దొంతిరెడ్డి సునీత మాట్లాడుతూ రాజకీయ నాయకులు, అధికారులు సమన్వయంతో కలిసి పనులు చేస్తే అభివృద్ధి సాధ్యమవుతుందని, గ్రామాలలో ఉన్న సమస్యలపై ముందుగా అధికారులు అవగాహన కలిగి వుండాలనన్నారు.అనంతరం ఆయా గ్రామాలకు మంజూరైన చెత్త సేకరణ నూతన వాహనాలను ఎమ్మెల్యే అంబటి రాంబాబు పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిడివో టి శ్రీనివాసరావు, తహశీల్దార్ ఏ.శివారెడ్డి,ఎస్సై షఫీ, మండల స్థాయి అధికారులు, సెక్రటరీలు, సర్పంచులు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై ఎమ్మెల్యే ముదునూరి సమీక్ష



నరసాపురం, మార్చి 28 (ప్రజాపాలన ప్రతినిధి) : వార్డులలో ఉన్న సమస్యల పరిష్కారానికి మునిసిపల్ అధికారులతో శాసనసభ్యులు ముదునూరి ప్రసాదరాజు తన కార్యాలయంలో సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈసంధర్భంగా పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని పట్టణంలో నిర్మాణంలో ఉన్న బరియల్ గ్రౌండ్, కాటన్ పార్క్ అభివృద్ధి పనులను వేగంగా పూర్తిచేయలని ఆయన అధికారులను ఆదేశించారు. ఇప్పటికే బరియల్ గ్రౌండ్ అభివృద్ధి నిమిత్తం 59 లక్షల రూపాయల పనులు పూర్తయ్యాయని 30 లక్షల రూపాయల పనులు పురోగతిలో ఉన్నాయని 20 లక్షల రూపాయల పనులకు టెండర్లు పూర్తిచేసి పనులు ప్రారంభించాలని అన్నారు. రూ. 47 లక్షల నిధులతో చేపట్టే కాటన్ పార్క్ అభివృద్ధి పనులను మరింత వేగవంతగా పూర్తి చేయాలని రూ.1 కోటి 24 లక్షల రూపాయలతో నిర్మించబోయే చేపల మార్కెట్ అభివృద్ధి పనులకు సంబంధించి టెండరు ప్రక్రియ పూర్తిచేసి వేగంగా పనులను పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. ప్రజల అవసరాలకు సంబంధించిన అభివృద్ధి పనులకు అవసరమైన ప్రతిపాదనలు తయారుచేయాలని అయన ఆదేశించారు. టెండరు ప్రక్రియ పూర్తయిన పనులన్నింటిని వేగంగా ప్రారంభించి పూర్తిచేయాలని ఆదేశించారు. పట్టణంలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టిపెట్టి ప్రజలకు ఇబ్బంది లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని అన్నారు. ప్రజలందరికీ పరిశుభ్రమైన మంచినీటిని అందించాలని వచ్చే వేసవిని దృష్టిలో పెట్టుకుని మంచినీటి సమస్య లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని వీధిలైట్ల సమస్య ఎక్కువగా ఉందని అవసరమైన చోట్ల కొత్త లైట్లు ఏర్పాటు చేయాలని, రిపేర్లను వెంటనే పూర్తిచేయాలని ఆయన ఆదేశించారు ఈ సమీక్షలో మున్సిపల్ ఛైర్ పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ జయరాజు, వైస్ ఛైర్ పర్సన్ కామన నాగిని బాల సత్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ సి హెచ్ శ్రీనివాస్, మున్సిపల్ డిఈ జె విజయకుమార్, ఏఈలు రవితేజ, సునీల్ కుమార్, వి మణి తదితరులు పాల్గొన్నారు.

## దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తురాలికి శివం ఫౌండేషన్ ఆర్థిక సహాయం



చీమకుర్తి మార్చి 28 ప్రజాపాలన ప్రతినిధి. దీర్ఘకాలిక వ్యాధి సోకి ఆర్థికంగా సతమతమవుతున్న ఓ పేద కుటుంబానికి చీమకుర్తికి చెందిన గొల్లపూడి హరి నేతృత్వంలోని శివం ఫౌండేషన్ ఆర్థిక చేయూతను అందించింది. చీమకుర్తి రచ్చమిట్ట సెంటర్లోని శిద్ధానగర్ కాలనీకి చెందిన తమ్మిశెట్టి రవణమ్మ కుమార్తె పుష్ప గత సంవత్సర కాలంగా దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుతుంది. పుష్పాకు వైద్య ఖర్చుల, కుటుంబ పోషణ నిమిత్తం శివం ఫౌండేషన్ పదకొండు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని చీమకుర్తి తహసిల్దార్ పిన్నిక మధుసూదనరావు చేతుల మీదుగా బాధిత కుటుంబానికి సోమవారం అందించడం జరిగింది. మానవత్వం చూపిన తహసిల్దార్...బాధిత కుటుంబానికి తనవంతు సహాయంగా మూడు వేల రూపాయల నగదును అందించి ఆ కుటుంబానికి అండగా ఉంటానని తెలిపారు. బాధితురాలికి ప్రతి నెల మూడు వేల రూపాయలను తన సొంత డబ్బును పింఛను రూపంలో అందిస్తానని తహసీల్దార్ మధుసూదనరావు హామీ ఇచ్చారు. బాధితురాలికి కొత్త ఆధార్ కార్డును నమోదు చేయించి పెన్షను వచ్చే విధంగా చూస్తానని పింఛను వచ్చేంతవరకు తనవంతు సహాయం అందిస్తానని తహసిల్దార్ మధుసూదనరావు ఆ బాధిత కుటుంబానికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు బత్తుల మల్లికార్జునరావు, సూది శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

## సత్తెనపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ కార్యకర్తలకు నాయకులకు విజ్ఞప్తి..



రాజు పాలెం ప్రజాపాలన: అనగా సోమవారం 28-03-2022న సత్తెనపల్లి నియోజకవర్గ ప్రధాన కార్యాలయ ఇంచార్జ్ గా జిల్లా అధ్యక్షులు శ్రీ లిగాదె వెంకటేశ్వరరావులి గారిచే నూతనంగా నియమింపబడిన లిశ్రీ సిరిగిరి మణికంఠలి ను సత్తెనపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ తరఫున సన్మాన కార్యక్రమంలో రాజుపాలెం మండల అధ్యక్షులు లితోట నరసయ్యలి గారు మరియు అనుపాలెం గ్రామ జనసేన పార్టీ గ్రామ అధ్యక్షులు లితోట లక్ష్మీనారాయణలి మరియు మండల కార్యదర్శి లితమ్మిశెట్టి మహేష్ బాబులి మండల కార్యదర్శి లిరుసుము వెంకటేశ్వర్లు,లి మండల సంయుక్త కార్యదర్శి లిగలబా నాగేశ్వరరావు,లి లితోట రత్నాకర్‌లి ,లితోట నాగేశ్వరరావు,లి మరియు తదుపరి జనసేన పార్టీ కార్యకర్తలు అభిమానులు నాయకులు పాల్గొన్నారు...

## సార్వత్రిక సమ్మె సందర్భంగా భారీ ర్యాలీ



సత్తైనపల్లి ప్రజాపాలన :భారతదేశవ్యాప్తంగా కార్మిక సంఘాల సార్వత్రిక సమ్మె సందర్భంగా సత్తెనపల్లి పట్టణంలో మార్కెట్ యార్ నుండి తాలూకా సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం తాలూకా సెంటర్ లో బహిరంగ సభనిర్వహించిన సిఐటియు,ఎఐటియుసి కార్మిక సంఘాలు సార్వత్రిక సమ్మె,ప్రదర్శన, బహిరంగ సభ కార్యక్రమాలో పాల్గొన్న ఎ.ఐ.టి.యు.సి.సత్తెనపల్లి నియోజకవర్గ గౌరవ అధ్యక్షుడు నరిశేటి. వేణుగోపాల్,ఎఐటియుసి సత్తెనపల్లి నియోజకవర్గ అధ్యక్ష ,కార్యదర్శులు కంభాల. శ్రీనివాస్, పి.యిర్మీయా,యన్.జీ.ఓ.సంఘం అధ్యక్షుడు మణి, సత్తెనపల్లి పట్టణ ఎఐటియుసి అధ్యక్ష, కార్యదర్శులు డి.మస్తాన్,ఇసిరెడ్డి అంజిరెడ్డి ,సిఐటియు జిల్లా నేతలు గుంటూరు.విజయ్ కుమార్,మహేష్,అవ్వారు.ప్రసాద్ మల్లేశ్వరి,విమల,పురుషోత్తం లతోపాటు భవన నిర్మాణ, మున్సిపల్, మార్కెట్ యార్డ్,ఆటో,హెల్త్, అంగన్వాడీ తదితర కార్మిక సంఘాల నేతలు,కార్మికులు పాల్గొన్నారు.

## స్త్రీ తన కాళ్ళపై తాను నిలబడిన నాడు ఆ కుటుం బం బాగుంటుంది:మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య



నందిగామ మార్చి 28 ప్రజా పాలన ప్రతినిధి: పట్టణం గీతా మందిర్ రోడ్డు నందు సోమవారం నాడు ఉద యం భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సమితి వారి ఆ ధ్వర్యంలో భగవాన్ శ్రీ సత్యసాయి మందిరం నందు ఉచిత వృత్తి విద్యా శిక్షణ – టైలరింగ్ %డ% ఎంబ్రాయి డ రీ శిక్షణ కేంద్రాన్ని మాజీ శాసనసభ్యురాలు తంగిరా ల సౌమ్యసందర్శించారు.ఈ సందర్భంగా ఆమె మా ట్లాడుతూ అడవిలోనున్న, ఆకాశమున్న, పట్టణము నున్న, పల్లెనున్న, గుట్ట మీదనున్న, నట్టేటనున్న మ దిని మిమ్ము సాయి మరువాడెపుడు. కలియుగ పూ ర్ణావతారి సర్వదేవతాతీత స్వరూపులు భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి అనుగ్రహ ఆశీస్సులతో వారి 97 వ జన్మదిన వేడుకలలో భాగంగా మహిళలకు, బాలికలకు ఉపాధి కల్పించే నిమిత్తం బ్యాంకర్ల గ్రామీణ మరియు అభివృద్ధి సంస్థ హైదరాబాద్ బి.ఐ.ఆర్. ఈ .డి సహకారంతో కృష్ణాజిల్లా, నందిగామ శ్రీ భగవాన్ సత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో మహిళలకు ఇటువంటి శిక్షణా కార్యక్రమమును నిర్వహిస్తున్నం దుకు భగవాన్ శ్రీ సత్యసాయి సేవాసమితి వారికి ముందుగా ప్రత్యేకమైన అభినందనలు. 37 రోజుల కాలపరిమితితో ఉచిత మధ్యాహ్న భోజనం సదుపా యం కల్పిస్తూ సుమారుగా 60 మంది మహిళలకు ఇటువంటి శిక్షణ తరగతులు నిర్వహించడం శిక్షణ అనంతరం శిక్షణ పొందిన మహిళలు తమకు తాముగా స్వయం ఉపాధిగా వారికి వారే డబ్బులు సంపా దించుకునేలా వారిని తీర్చిదిద్దే బాధ్యతలు భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సమితి వారు తీసుకోవడం చా లా గర్వించదగ్గ విషయం రానున్న రోజులలో భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సమితి వారు ఇటువంటి మరె న్నో మంచి కార్యక్రమాలు చేయాలని ఆశిస్తూ భగవా న్ శ్రీ సత్యసాయిబాబా వారి ఆశీస్సులు ఎల్లవేళలా అందరిపై ఉండాలని కోరుకుంటున్నట్లు ఈ సందర్భం గా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భగవాన్ శ్రీ స త్యసాయి సేవా సమితి వారు కమిటీ సభ్యులు, పట్ట ణ తేదేపా కౌన్సిలర్లు, తెదేపా నేతలు తదితరులు పా ల్గొన్నారు.



## 'బాహుబలి 2' ని బీట్ చేస్తుందా..?



దర్శకధీరుడు ఎస్ఎస్ రాజమౌళి తెరకెక్కించిన 'ఆర్.ఆర్.ఆర్' సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్ళు రాబడుతోంది. తొలి రోజు 'బాహుబలి 2' రికార్డులను బ్రేక్ చేసిన ఈ సినిమా.. ఓపెనింగ్ వీకెండ్ లో అదే జోరు చూపించింది. ముఖ్యంగా ఓవర్సీస్ మార్కెట్ లో ఆర్ఆర్ఆర్ అద్భుతమైన కలెక్షన్స్ రాబడుతోంది.భారతదేశపు అతిపెద్ద యాక్షన్ డ్రామాగా పేర్కొనబడిన ఆర్ఆర్ఆర్ చిత్రం యుూఎస్ఏలో 1200 లొకేషన్లలో ప్రదర్శించబడింది. ప్రీమియర్స్ తో పాటు తొలి రోజు వసూళ్ళు 5 మిలియన్ల మార్కును దాటేశాయి. ట్రేడ్ సర్కిల్స్ లెక్కల ప్రకారం ఫస్ట్ వీకెండ్ లో %వి%9.25 మిలియన్లకు పైగా గ్రాస్ వసూలు చేసి 'బాహుబలి: ది బిగినింగ్' లైఫ్ టైం గ్రాస్ ని అధిగమించిందని తెలుస్తోంది.అయితే 'బాహుబలి 2' ని బీట్ చేయడంలో మాత్రం విఫలమైంది. 'బాహుబలి 1' అమెరికాలో లాంగ్ రన్ లో %వి%6.9 మిలియన్ల గ్రాస్ వసూలు చేయగలిగింది. ఇప్పుడు ఆర్ఆర్ఆర్ సినిమా మొదటి వారాంతంలోనే ఆ నంబర్ ని క్రాస్ చేసింది. మరోవైపు బాహుబలి 2 సినిమా 425 లొకేషన్లలో ప్రదర్శించబడి మొదటి వారాంతంలో %వి%10.4 మిలియన్ల కలెక్షన్లు అందుకుంది. ఇక 'బాహుబలి: ది కన్క్లూజన్' మూవీ యుఎస్ లో లాంగ్ టైంలో %వి%20 మిలియన్ల వసూళ్ళు సాధించి టాప్ పొజిషన్ లో ఉంది. ఆర్ఆర్ఆర్ ఫైనల్ రన్ ముగిసేలోగా 'బాహుబలి 2' కలెక్షన్లను దాటుతుందా లేదా అనేది ఆసక్తికరంగా మారింది.ఇక్కడ మరో ఇంట్రెస్టింగ్ విషయం ఏమిటంటే అమెరికాలో అత్యధిక వసూళ్లు సాధించిన టాప్-3 ఇండియన్ సినిమాలు తెలుగు నుంచి వచ్చినవే. అంతేకాదు అవి రాజమౌళి తెరకెక్కించిన సినిమాలే కావడం విశేషం.కాగా స్వాతంత్ర్య సమరయోధులు అల్లూరి సీతారామ రాజు - కొమరం భీమ్ జీవితాల ఆధారంగా కల్పిత కథతో 'ఆర్.ఆర్.ఆర్' సినిమా రూపొందింది. ఇందులో మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ - యంగ్ టైగర్ ఎన్టీఆర్ నటనకు అన్ని వర్గాల ప్రేక్షకుల నుంచి ప్రశంసలు దక్కుతున్నాయి.అలియా భట్ - సముద్రఖని - అజయ్ దేవగన్ - రే స్టీవెన్సన్ - అలిసన్ డూడీ - ఒలివియా మోరిస్ కీలక పాత్రల్లో కనిపించారు. డీవీవీ దానయ్య భారీ బడ్జెట్ తో ఈ మూవీని నిర్మించారు. ఎంఎం కీరవాణి సంగీతం సమకూర్చగా.. సెంథిల్ కుమార్ సినిమాటోగ్రఫీ అందించారు.

## క్రేజీ కాంబినేషన్ ప్లాన్ చేస్తున్న కొరటాల ?



క్లాస్ డైరెక్టర్ కొరటాల శివ ప్రస్తుతం ఎన్టీఆర్ తో పాన్ ఇండియా సినిమా ప్లాన్ చేస్తున్నాడు. అయితే.. ఈ సినిమా తర్వాత అల్లు అర్జున్ తో సినిమా చేయనున్నాడని గతంలోనే వార్తలు వచ్చాయి. కాగా, ఈ సినిమాకి సంబంధించి లేటెస్ట్ గా మరో గాసిప్ వినిపిస్తోంది. ఈ సినిమా మల్టీస్టారర్ అని.. తమిళ హీరో ధనుష్ అండ్ బన్నీ కలయికలో కొరటాల శివ సినిమా చేయాలని ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ కాంబినేషన్ వర్కౌట్ అయితే ఆ సినిమాకి విపరీతమైన క్రేజ్ ఉంటుంది. మరి ఈ కాంబినేషన్ ఎంతవరకు సెట్ అవుతుందో చూడాలి. కొరటాల.. ధనుష్ అండ్ బన్నీతో చేయబోయే సినిమా 2023 స్టార్టింగ్ లో స్టార్ట్ అవుతుందట. కొరటాల ఇండస్ట్రీలో ఉన్న ప్రతి స్టార్ హీరోతోనూ ఓ సినిమా చేయాలని ప్లాన్ చేసుకున్నాడు. అందుకే, జూనియర్ ఎన్టీఆర్ తో చేయబోయే సినిమా అనంతరం, కొరటాల బన్నీతోనే సినిమా చేస్తాడట. ఆ తర్వాత బాలయ్య బాబుతో కూడా ఓ సినిమా చేస్తాడని వార్తలు వస్తున్నాయి. మరి హీరోల ఇమేజ్ ను బట్టి కథలు రాసే కొరటాల, బన్నీ ధనుష్ కోసం ఎలాంటి కథ రాశాడో చూడాలి.

## మహేష్ తో హాలీవుడ్ రేంజ్ మూవీ ప్లాన్ చేస్తున్న జక్కన్న..!




'బాహుబలి' సినిమాలతో ఇండియన్ బాక్సాఫీస్ స్టామినా ఏంటో ప్రపంచ వ్యాప్తంగా చాటిచెప్పిన దర్శకధీరుడు ఎస్ఎస్ రాజమౌళి.. ఇప్పుడు "ఆర్.ఆర్.ఆర్" చిత్రంతో సరికొత్త రికార్డులు క్రియేట్ చేస్తున్నారు. 'బాహుబలి 2' సినిమా లైఫ్ టైం కలెక్షన్స్ 2000 కోట్లకు పైగా ఉండగా.. ఇప్పుడు ట్రిపుల్ ఆర్ మూవీ మూడు రోజుల్లోనే 500 కోట్లు రాబట్టిందని మేకర్స్ చెబుతున్నారు. ఇది రాబోయే రోజుల్లో ఎక్కడి దాకా వెళ్తుందో చూడాలి.జక్కన్న తదుపరి సినిమా సూపర్ స్టార్ మహేష్ బాబుతో చేయనున్న సంగతి తెలిసిందే. ఎస్ఎస్ఎంబీ29 పేరుతో పిలుచుకుంటున్న ఈ ప్రాజెక్ట్ ని దుర్గా ఆర్ట్స్ బ్యానర్ పై కె.ఎల్.నారాయణ నిర్మించబోతున్నారు. ఇప్పటికే ఈ విషయాన్ని ఇటు మహేష్ అటు డైరెక్టర్ రాజమౌళి ధృవీకరించారు. ఈ సినిమా కథేమిటి? ఏ జోనర్ లో ఉంటుంది? అనే దానిపై ఎప్పటి నుంచో వార్తలు వస్తున్నాయి. అయితే ఇప్పుడు కొత్తగా ఈ మూవీ బడ్జెట్ గురించి ఊహాగానాలు వినిపిస్తున్నాయి.రాజమౌళి తండ్రి కేవీ విజయేంద్ర ప్రసాద్ చాలా రోజులుగా మహేష్ కథ మీద వర్క్ చేస్తున్నారు. ఆఫ్రికన్ ఫారెస్ట్ బ్యాక్ డ్రాప్ లో ఓ జంగిల్ బేస్డ్ అడ్వెంచర్ స్టోరీని రెడీ చేస్తున్నట్లు ఆ మధ్య ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. మహేష్ బాబుతో జేమ్స్ బాండ్ తరహా సినిమా చేస్తారని అప్పుడెప్పుడో రాజమౌళి ఓ సందర్భంలో అన్నారు. ఇప్పుడు ఫారెస్ట్ నేపథ్యంలో అలాంటి స్టైలిష్ యాక్షన్ థ్రిల్లర్ నే తెరకెక్కించబోతున్నట్లు టాక్ వినిపిస్తోంది.అంతేకాదు 'జక్కన్న-మహేష్' సినిమా కోసం దాదాపు 800 కోట్ల బడ్జెట్ అంచనా వేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. అత్యున్నత సాంకేతికత - స్టైలిష్ యాక్షన్ సీన్స్ తో హాలీవుడ్ లెవల్ లో ఈ సినిమాని తెరకెక్కించనున్నారట. జేమ్స్ బాండ్ తరహా చిత్రాలకు ఎప్పుడూ ప్రేక్షకకాదరణ ఉంటుంది.. అందులోనూ మహేష్ హాలీవుడ్ కటౌట్ తో ఉండే హీరో కావడంతో ఈ చిత్రాన్ని పలు భారతీయ భాషలతో పాటుగా ఇంగ్లీష్ వెర్షన్ లోనూ కూడా రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నారట. 'బాహుబలి' తో రెండు వేల కోట్ల వసూళ్ళు రాబట్టిన రాజమౌళి.. ఇప్పుడు మహేష్ తో 800 కోట్లతో సినిమా చేస్తానన్న నిర్మాతలు వెనుకంజ వేసే పరిస్థితి లేదు. ఎందుకంటే ఎన్ని వందల కోట్లు పెట్టినా.. పెట్టుబడి మొత్తాన్ని వెనక్కి ఎలా తీసుకురావాలనేది మాస్టర్ స్టోరీ టెల్లర్ కు బాగా తెలుసు. దాదాపు 500 కోట్ల బడ్జెట్ తో తీసిన 'ఆర్.ఆర్.ఆర్' సినిమా కలెక్షన్స్ ఇందుకు మరో ఉదాహరణగా చెప్పుకోవచ్చు.మహేష్ బాబుతో 'బాహుబలి' 'ఆర్.ఆర్.ఆర్' కంటే పెద్ద సినిమా చేస్తానని రాజమౌళి ఇప్పటికే స్టేట్మెంట్ ఇచ్చారు. త్వరలోనే దర్శకుడు ఈ ప్రాజెక్ట్ మీదనే ఫుల్ ఫోకస్ పెట్టనున్నారు. ఏదేమైనా ఈ క్రేజీ కాంబినేషన్ కోసం సినీ అభిమానులు ఎంతో ఆతృతగా ఎదురుచూస్తున్నారు. ఇకపోతే మహేష్ బాబు ప్రస్తుతం అనిల్ రావిపూడి దర్శకత్వంలో 'సర్కారు వారి పాట' సినిమా చేస్తున్నారు. దీని తర్వాత త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో ఎస్ఎస్ఎంబీ 28 మూవీ చేస్తారు. ఇదే క్రమంలో రాజమౌళి చిత్రాన్ని సెట్స్ మీదకు తీసుకెళ్లనున్నారు. ఇప్పటి వరకు తెలుగులో మాత్రమే సినిమాలు చేస్తూ వచ్చిన మహేష్.. ఈ ప్రాజెక్ట్ తో పాన్ వరల్డ్ ని టార్గెట్ చేసే అవకాశాలు ఉన్నాయి.

## పూరీ డ్రీమ్.. విజయ్ కటౌట్ సెట్ అయ్యేనా !

నిన్ను మించిన తోపెవ్వరూ లేరు అంటాడు పూరీ జగన్నాథ్. నేనింతే అని చెప్పాడు పూరీ జగన్నాథ్.. చచ్చిపోతే అన్న టైటిల్ కూడా ఒకటి రాసి అనౌన్స్ చేసి పెండింగ్ లో కూడా ఉంచాడు పూరీ జగన్నాథ్.. బెల్లం తయారీ అయ్యే ప్రాంతంలో చేదు అనుభవాలు మోసుకుని రాజధాని చేరాడు పూరీ. దూరదర్శన్ లో ఓ ఎపిసోడ్ డైరెక్టర్. అక్కడి నుంచి ఇక్కడి వరకూ ఎదిగివచ్చిన తీరే ఎందరికో ఆదర్శం.చలం ను నెత్తిన పెట్టుకుని మోశాడు. ఆ మాటకు వస్తే ఓషోను కూడా నెత్తిన పెట్టుకునే మోశాడు. మంచి వాడు పూరీ.. చెడ్డవాడు కూడా పూరీ ! డబ్బులుంటే ఎందుకు సర్ అలా పంచుతారు అని పవన్ ను నిలువరిస్తాడు. మహేశ్ కు ఇప్పుడు నేను అక్కర్లేదు అని అరుస్తాడు. అక్కసు తీర్చుకుంటాడు. ఎవడి సరదా అయినా కాలమే తీర్చేస్తది అని అరుస్తాడు కూడా !ఇప్పుడు మరో ప్యాన్ ఇండియా మూవీ .. విజయ్ దేవర కొండతో ! లైగర్ షూట్ కంప్లీట్ అయి విడుదలకు సిద్ధం అయి ఉన్న తరుణాన రేపటి వేళ మరో అప్డేట్ ఇస్తాడు. ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాడు. అందుకు మీరు సిద్ధమా అని ఓ ప్రకటన కూడా ఇచ్చాడు. ఇలాంటి కథలకు పవన్ నప్పుతాడు. మహేశ్ నప్పుతాడు.కానీ ఎందుకనో వాళ్లిద్దరూ సెట్ కాలేదు. సినిమా ను మొదట మహేశ్ తో అనుకున్నాడు కానీ కుదరలేదు. దీంతో ఇప్పుడీ డ్రీమ్ ప్రాజెక్టు అన్నది బంగారు కొండ విజయ దేవర కొండ చేతిలోకి వెళ్లింది. ఆయన ఈ సినిమాకు ఏ పాటి న్యాయం చేస్తాడో అన్నదే ప్రేక్షకుల ఆసక్తి. ఉత్సుకత అని కూడా రాయాలి.క్యారెక్టర్ చూసే అన్నీ డిజైన్ అయిపోతాయి. క్యారెక్టర్ డీటైల్స్ రాసుకున్నాకే అన్నీ డిసైడ్ అయిపోతాయి.దటీజ్ పూరీ. హీరో స్ట్రాంగ్ గా ఉంటాడు.ఈ సారి కెమెరామెన్ గంగతో రాంబాబు కన్నా స్ట్రాంగ్ గా ఉంటాడు. వాడు మన చుట్టూ ఉంటే పోకిరి డిపార్ట్మెంట్ లో ఉంటే కృష్ణ మోహన్ ఐపీఎస్.. అది వాడి సత్తా.. ఇప్పుడు ఖాకీ యూనిఫాం ఎక్కడ ఎలా డ్యూటీ చేస్తుందో చెప్పే ప్రయత్నంలో పూరీ ఉన్నాడో లేదో కానీ దేశం పై చెప్పే కథలో ఖాకీ చొక్కా గురించి నాలుగు మాటలు చెప్పకుండా అయితే ఉండడు.మీరు చచ్చిపోండి మీ వల్ల ఈ దేశానికి ఏ ఉపయోగం లేనప్పుడు అని చెప్పే చెప్పగలిగే ఏకైక డైరెక్టర్ పూరీ.. పూరీ సర్ ! ఆల్ ద బెస్ట్. ఇది మీ అడ్డా రెచ్చిపోండి..మరో మూడు నెలల్లో షూట్ ను కంప్లీట్ చేసి కసి తీరా నాలుగు మాటలు చెప్పండి.. నాలుగు మంచి పాటలు కూడా రాయించండి.. ఈ సారి ఇంకాస్త గట్టిగా అరవండి..మేం కోరుకుంటున్నాం మీరు డైరెక్టర్ గా... డైలాగ్ రైటర్ గా ...రెచ్చిపోతే మళ్లీ మళ్లీ ఎంజాయ్ చేయాలని.. ! వి ఆర్ వెయిటింగ్ ఫర్ దట్.



## రాధేశ్యామ్ ఓటీటీ రిలీజ్ డేట్ వచ్చేసిందోచ్..




పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా పూజా హెగ్డే హీరోయిన్ గా నటించిన పాన్ ఇండియా సినిమా రాధే శ్యామ్ ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే రాధాకృష్ణ కుమార్ దర్శకత్వం వహించిన ఈ ప్రేమ కథా చిత్రం ప్రేక్షకుల నుంచి మిశ్రమ స్పందనలు అందుకుంటుంది. అయితే ఇప్పుడు ఓటీటీ వేదికగా ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది.ఏప్రిల్ 1వ తేదీ నుంచి ప్రముఖ ఓటీటీ సంస్థ అయిన అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా స్ట్రీమింగ్ కానుంది. తెలుగు నూతన సంవత్సరాది అయిన ఉగాది పర్వదినాన ఈ సినిమాను ఓటీటీ వేదికగా రిలీజ్ చేయబోతున్నట్లు తెలియజేస్తూ... అమెజాన్ సరికొత్త ట్రైలర్ ను విడుదల చేసింది.తెలుగు తమిళ మలయాళ కన్నడ భాషల్లో విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. అయితే ఇప్పటి వరకు ఈ సినిమా చూడని వారు... థియేటర్లలో చూసినా మళ్లీ చూడాలి అనుకునే వారు ఈ శుక్రవారం నుంచి ఓటీటీ ఫ్లాట్ ఫారమ్ లో చూడొచ్చు. అయితే ప్రభాస్ - పూజా హెగ్డే వింటేజ్ లవ్ స్టోరీ రాధేశ్యామ్.. ఈ సినిమాపై ఈ సినినిమా డైరెక్టర్ రాధా కృష్ణ స్పందించారు. మా సినిమాపై ప్రశంసలు విమర్శలు రెండూ ఒకేలా వస్తున్నాయి.సినిమా రిలీజ్ అయిన సమయంలో కొంత మంది నుంచి నెగిటివిటీ ఎందుకు వచ్చిందో అర్థం కాలేదని తెలిపారు. కానీ ఇప్పుడు ప్రతి ఒక్కరూ ఈ సినిమాకు కనెక్ట్ అవుతున్నారని వెల్లడించారు. సినిమా చాలా బాగుందని... ఎమోషనల్ గా కనెక్ట్ అవుతన్నామని మెస్సేజ్ లు పెడుతున్నట్లు వివరించారు. ముఖ్యంగా నా భార్య నుంచి వచ్చి ప్రశంసలు మర్చిపోలేనంటూ రాధేశ్యామ్ దర్శకుడు రాధా కృష్ణ ఎమోషనల్ అయ్యారు. అయితే మూవీ విడుదల అయ్యాక.. తాను ప్రభాస్ ను కలవలేదని తెలిపారు. అందుకు కారణం... ప్రభాస్ ప్రస్తుతం హాలీడే ట్రిప్ లో ఉన్నట్లు రాధా కృష్ణ తెలిపారు. అంతే కాదు తామిద్దరం ఫోన్ లో కూడా మాట్లాడుకోవడం లేదని.. కానీ మెసేజ్ మాత్రం చేసుకుంటున్నామని స్పష్టం చేశారు.అలాగే మొదటి మూడు రోజులు నా ఇమేజ్ సినిమాని డామినేట్ చేస్తుందని ప్రభాస్ తనకు చాలా సార్లు చెప్పినట్లు డైరెక్టర్ రాధా కృష్ణ గుర్తు చేశారు. రాధేశ్యామ్ లో ప్రభాస్ ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన హస్త సాముద్రిక నిపుణుడి పాత్ర పోషించిన సంగతి విధితమే. తెరపై ప్రభాస్ పూజా హెగ్డేల కెమిస్ట్రీతో పాటు పాటలు విజువల్ ఎఫెక్ట్స్ సినిమాకు ప్రధాన బలంగా నిలిచాయి. కథ ఏంటంటే... విక్రమాదిత్య (హీరో ప్రభాస్) పేరు మోసిన హస్త సాముద్రిక నిపుణుడు. ఆయన ఇటలీలో నివసిస్తుంటాడు. జ్యోతిష్యంలో ఆయన అంచనాలు వంద శాతం నిజం అవుతుంటాయి. తన చేతిలో ప్రేమ రేఖ లేదని తెలుసుకున్న విక్రమ్... తన జీవితం గురించి కూడా ఓ స్పష్టమైన అంచనాతో ఉంటాడు. అనుకోకుండా ప్రేరణ ని ( పూజా హెగ్డే )ని కలుస్తాడు. తొలి చూపులోనే ప్రేమ లో పడతాడు. కానీ ప్రేమించలేని పరిస్థితి. మరి విధి ఆ ఇద్దరినీ ఎలా కలిపింది వాళ్ల జీవితాల్లో జరిగిన సంఘర్షణ ఎలాంటిది అనేది మిగతా కథ.

## పెళ్లికి రెడీ అవుతున్న క్రేజీ జంట ?



బాలీవుడ్ స్టార్ కపుల్ రణబీర్ కపూర్, అలియా భట్ పెళ్లి చేసుకున్నారని తాజాగా వార్తలు వినిపిస్తున్నాయి. గత కొన్ని సంవత్సరాలుగా ప్రేమలో ఉన్న ఈ జంట.. తమ ప్రేమను మరో మెట్టు ఎక్కించాలని ప్లాన్ చేస్తోంది. నిజానికి గత మూడేళ్ల నుంచి వీరి పెళ్లి గురించి వార్తలు వస్తూనే ఉన్నాయి. ఓ దశలో పెళ్లి చేసుకోవాలని వీళ్ళు ఆలోచించారు కూడా. కానీ కొన్ని కారణాల వల్ల వీళ్ళ పెళ్లి పోస్ట్ ఫోన్ అవుతూ వచ్చింది. కాగా ఈ జంట 2022లో వివాహ బంధంలోకి అడుగు పెట్టనున్నారు. ఈ ఏడాది ఏప్రిల్‌లో పెళ్లి పీటలను ఎక్కబోతున్నట్టు తాజాగా పుకార్లు వినిపిస్తున్నాయి. సెలబ్రిటీ డిజైనర్ మనీశ్ మల్హోత్రాను రణ్ బీర్ కపూర్ తల్లి నీతూ కపూర్ కలిసింది. అయితే, మనీశ్‌ను పెళ్లి దుస్తుల డిజైన్ కోసమే నీతూ కలసిందని అంటున్నారు. మరోపక్క అలియా రణబీర్ కపూర్ కూడా తమ పెళ్లి గురించి సీరియస్ గా ఆలోచిస్తుంది. ఇక వీరిద్దరూ కలిసి నటిస్తున్న భారీ చిత్రం బ్రహ్మాస్త్ర విడుదల రెడీగా ఉంది.

"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేడ్కర్



BUSINESS v/s SOCIAL ENGINEERING
20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి
BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు
SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.
స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది
అంబేడ్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేడ్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం
అంబేడ్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది
మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేడ్కర్
జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #5+-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com